# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 391 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.10.06.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078 97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





# ఎర్రవల్లి ఫామ్ హౌస్ కు మాజీ మంత్రి హరీష్ రావు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9

కాళేశ్వరం కమిషన్ విచారణ తర్వాత కేసీఆర్ తో భేటీ అయిన హరీష్ రావు కమిషన్ అడిగిన ప్రశ్నలను కేసీఆర్ కు వివరించే అవకాశం.

# 45నిమిషాలు సాగిన విచారణకాళేశ్వరం విచారణ కమిషన్ ప్రశ్నలకు హరీశ్ రావు చెప్పిన సమాధానాలు ఇవే



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9

కాళేశ్వరం ఎత్తిపోతల్లోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై న్యాయ విచారణ నిర్వహిస్తున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు సోమవారం హాజరయ్యారు. హైదరాబాద్‌లోని బీఆర్‌కే భవన్‌లో కొనసాగిన విచారణలో కమిషన్ హరీశ్ రావుపై ప్రశ్నల వర్షం కురిపించింది. సుమారు 45 నిమిషాల పాటు ఈ విచారణ సాగింది. కమిషన్ ఎదుట మొదట ప్రమాణం చేసిన తర్వాత.. తాను తెలుగు మీడియం స్టూడెంట్ ను కాబట్టి పూర్తిస్థాయిలో ఇంగ్లీషును మాట్లాడలేనని.. అర్థం చేసుకోగలనని కమిషన్ కు హరీష్ రావు చెప్పారు.దీంతో ఈ అంశాన్ని జడ్జి పరిగణలో తీసుకొని ఇంగ్లీష్ ఇబ్బంది అయితే హిందీలో చెప్పవచ్చు.. లేదా తెలుగులో చెప్పిన తనకు ట్రాన్స్ లేట్ చేసేవారు ఉన్నారని తెలిపారు. అయితే, కమిషన్ విచారణలో భాగంగా కొన్ని సందర్భాల్లో జడ్జి అడిగిన ప్రశ్నలను హరీశ్ రావు అర్థం చేసుకోలేకపోయారు. ముఖ్యంగా టెక్నికల్ అంశాలకు సంబంధించి ప్రశ్నించినప్పుడు అది అధికారులు చూసుకున్నారని మాత్రమే హరీశ్ రావు సమాధానం ఇచ్చారు.

# వారసులకే వర్తింపు




ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం కటాఫ్ తేదీని పెంచలేదు. దీంతో లబ్ధిదారుల మరణానంతరం వారసులకే పథకం వర్తిస్తోంది. కొత్తగా భూములు కొనుగోలు చేసిన వందలాది మంది రైతులు ఈ పథకానికి నోచుకోవడంలేదు.

ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు

కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరిలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభించింది. దేశవ్యాప్తంగా అర్హతలు కలిగిన రైతు కుటుంబాలకు సాగు దశలో ఆర్థిక వెసులుబాటు కల్పించేందుకు ఈ పథకం రూపొందించింది. ఇందులో భాగంగా రూ.ఆరువేల నగదును ఏడాదిలో మూడు విడతలుగా నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో జమచేస్తూ వస్తోంది. పథకం ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 19 విడతలుగా అర్హులైన రైతులకు పరిహారం అందజేసింది.

2019 లోపు రిజిస్ట్రేషన్ ఉన్న రైతులకు వర్తింపు

పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ఆరంభం నుంచి ఉన్న రైతులకే ఆర్థిక సాయం అందుతోంది. 2019 తర్వాత భూ క్రయవిక్రయాలు జరిపిన వారిని అనర్హులుగా గుర్తిస్తున్నారు. ఫలితంగా రైతులు రాష్ట్రప్రభుత్వం అందించే రైతు భరోసాపైనే ఆధారపడుతున్నారు. పీఎం కిసాన్ పథకంలో గతంలో ఉన్న లబ్ధిదారు మృతి చెందితే వారసులకే ఆర్థిక సాయం అందుతోంది. కొత్త రైతులు చేసుకున్న దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. 2025 మేలో కొత్త రైతుల వివరాల నమోదుపై అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు.

అదనంగా 7వేల మందికే

జిల్లాలోని 61,747 మంది రైతులకే పథకం ఆరంభంలో పీఎం కిసాన్ సమ్మాన్ నిధి అందింది. లబ్ధిదారులు మృతి చెందాక వారసులు ఆ భూములు పంచుకొని తమ వివరాలను పీఎం కిసాన్ పోర్టల్‌లో నమోదు చేసుకున్నారు. ఇలాంటి వారికి సైతం ఈ పథకం వర్తించింది. వీరు జిల్లావ్యాప్తంగా సుమారు 7,340 మంది ఉన్నట్లు గుర్తించగాఅదనంగా వీరే ప్రయోజనం చేకూరుతోంది. 2019 తర్వాత భూక్రయ విక్రయాలు చేసిన వారికి పైసా సాయం అందడంలేదు. కటాఫ్ తేదీ పెంచకపోవడంతో వర్తించని పీఎం కిసాన్ పథకం కేంద్ర పథకానికి నోచుకోలేక పోతున్న వందలాది రైతులు

# మక్తల్ నియోజకవర్గ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రివర్యులు.వాకిటి శ్రీహరి



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రివర్యులు. వాకిటి శ్రీహరి నా అభ్యున్నతికి నా ఉన్నతమైన స్థానానికి నా తోడుగా ఉన్న మక్తల్ నియోజకవర్గం లోని ప్రతి ఒక్క వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మనకోసం మన ఉన్నతి కోసం అహర్నిశలు పోరాడి ప్రయత్నం చేసిన ప్రతి ఒక్కరికి మరియు ముదిరాజ్ ముద్దుబిడ్డలకు నా యొక్క హృదయపూర్వక నమస్కారాలు నా యొక్క మంత్రి పదవి కోసం కోరుకున్న ప్రతి ఒక్కరికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలుపుతూ అలాగే నన్ను కలవడానికి వచ్చే ప్రతి ఒక్కరికి నా యొక్క విజ్ఞప్తి మీరు నన్ను కలవడానికి వచ్చినప్పుడు కేవలం పూల కుండీలతో మాత్రమే రావాలని బొకేలు శాలువాలు లాంటివి మాత్రం తీసుకురాకండి అని కోరుతున్నాను.

# హైదరాబాద్ సికింద్రాబాద్ బోనాల పండుగ 26 నుంచి బోనాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9

గోల్కొండ మహంకాళి ఆలయం నుంచి స్టార్ట్ రూ.20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం హైదరాబాద్ - సికింద్రాబాద్ జంట నగరాలు బోనాల పండుగకు సిద్ధమవుతున్నాయి. ఈ నెల 26 నుంచి ఆషాఢ బోనాల వేడుకలు ప్రారంభమై నెలరోజుల పాటు జరగనున్నాయి. తొలుత గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనం సమర్పిస్తారు. హైదరాబాద్లో 28 ప్రముఖ ఆలయాలు ఉండగా.. వీటి పరిధిలో బోనాలు నిర్వహించనున్నారు. ఆయా ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు హాజరయ్యే అతిథుల వివరాలను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్లు లిస్ట్ అవుట్ చేశారు. అంతేకాకుండా, గతంలో జరిగిన పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. చలువ పందిళు వేస్తున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. బోనం సమర్పణలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ఇబ్బందులపై రివ్యూలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లపై అధికారులకు ఇప్పటికే మంత్రి కొండా సురేఖ, కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఒకటిరెండ్రోజుల్లో ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిసింది.

బల్కంపేట ఎలమ్మ ఆలయంలో జులై 1న

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జులై 1వ తేదీన బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే, 13, 14 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20, 21 తేదీల్లో లాల్ దర్వాజా సింహవాహినీ మహంకాళి ఆలయంలో, నాచారంలోని మహంకాళి సమేత మహంకాళేశ్వర ఆలయంలో బోనాలు ఉంటాయని అధికారులు వెల్లడించారు.

ఏర్పాట్లకు 20 కోట్లు మంజూరు

ఆషాఢ బోనాల ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆలయాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. గ్రేడ్లను బట్టి ఆలయాలకు దేవాదాయశాఖ ఫండ్స్రిలీజ్ చేసింది. బోనాల వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.

# భద్రాచలం ఆలయానికి తక్షణమే ట్రస్టు బోర్డు అవసరం..!

## భక్తుల కోరికను గౌరవించండి..!

## ఆస్థాన పురోహితుని తక్షణమే నియమించండి..!

## పిట్ట శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయమూర్తి





భద్రాచలం ప్రత్యేక ప్రతినిధి నివాస్ న్యూస్ ఎ జూన్ 9

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయం ం దక్షిణ అయోధ్యగా ప్రసిద్ధి పొందిన ఈ దేవస్థానంం గత నాలుగేళ్లుగా ట్రస్టు బోర్డు లేకుండా ఆచారాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఆలస్యం చెంది, భక్తులకు తీవ్ర అసౌకర్యాలు కలుగుతున్నాయని సుప్రీంకోర్టు న్యాయవాది, బీజేపీ లీగల్ సెల్ జాతీయ నాయకులు పిట్టా శ్రీనివాసరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పుష్కర కాలం ముగిసినా ఇప్పటివరకు ఆస్థాన పురోహితుని నియామకం జరగకపోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావులకు విజ్ఞప్తి చేశారు. పిట్టా శ్రీనివాసరెడ్డి పేర్కొన్నట్లుగా, "వశిష్ఠుడు రాముని ఆశీర్వదించినట్టే, భద్రాచలం ఆలయంలో ఆస్థాన పురోహితుని ప్రాధాన్యం ఎంతో ఉన్నది. అయినప్పటికీ గత కొన్నేళ్లుగా ధర్మకర్తల మండలి లేదు, పూజా కార్యక్రమాలు పరిపూర్ణంగా సాగడం లేదు. ఇది భక్తుల మనోభావాలకు దెబ్బ. భద్రాచలం ఆస్థాన పురోహితునికి అంతే ప్రాధాన్యత ఉంటుంది ఉత్సవాలు ఎప్పుడు జరిగినా సీతారామ కళ్యాణం ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు ఘనంగా వ్యవస్థ అంటారు ముఖ్యమంత్రి కొనీ జేటి రోశయ్య ఉండగా ట్రస్ట్ బోర్డ్ కమిటీ నియమించారు. తర్వాత ట్రస్ట్ బోర్డ్ కమిటీ సభ్యులు నియామకం జరగలేదు (బి.ఆర్.ఎస్) ప్రభుత్వం ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ట్రస్ట్ బోర్డ్ కమిటీ నియామకం ఇప్పటికీ చేయలేదు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎండోమెంట్ మంత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు ప్రత్యేకసతి తీసుకొని టెస్ట్ బోర్డ్ సభ్యులు కమిటీ నియమించాల ని పిట్టా శ్రీనివాసరెడ్డి. బిజెపి లీగల్ సెల్ జాతీయ నాయకులు సుప్రీంకోర్టు న్యాయవాది వినతి పత్రాలు పంపినట్లు తెలిపారు.

ప్రధాన మంత్రి మోదీ పరిరక్షణలో ఆలయ అభివృద్ధి:

భక్తుల విజ్ఞప్తి మేరకు కేంద్రప్రభుత్వం తరపున ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో 100 కోట్లు (PRASAD )పథకంలో భాగంగా మంజూరు చేసి, భద్రాచలం ఆలయ అభివృద్ధికి కృషి చేయడం గర్వకారణమని శ్రీనివాసరెడ్డి తెలిపారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వమే ఆలయ పరిపాలనలో ముఖ్యమైన పాత్ర పోషించాల్సిన బాధ్యతను మరిచిందని విమర్శించారు. ట్రస్టు బోర్డు కమిటీని వెంటనే ఏర్పాటు చేసి, ఆస్థాన పురోహితునిని నియమించి, భక్తులకు అన్ని సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. "ఉత్సవాలు ఘనంగా, పరిపాలన తక్షణంగా అవసరం" సీతారాముల కల్యాణం, ముక్కోటి ఏకాదశి వంటి పర్వదినాల నిర్వహణలో ఆస్థాన పురోహితుని పాత్ర కీలకం. పరిపాలనలో స్తబ్దత భక్తుల పట్ల ఘోర అన్యాయం అని పిట్టా శ్రీనివాసరెడ్డి తేల్చిచెప్పారు.

# సిట్ విచారణకు హాజరైన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు

హైదరాబాద్ నివాస్ న్యూస్



జూన్ 9 హైదరాబాద్ ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు సిట్ విచారణకు హాజరయ్యారు. ఆయన సుమారు 14 నెలల తర్వాత అమెరికా నుంచి హైదరాబాద్‌కు చేరకున్నారు. పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆయన ఏ1గా ఉన్నారు. ప్రభాకర్‌రావు నుంచి కీలక సమాచారం రాబట్టాలని సిట్ అధికారులు భావిస్తున్నారు. ఫోన్‌ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ప్రణీత్‌రావు, రాధాకిషన్‌రావు, భుజంగరావు, తిరుపతన్నను సిట్ అధికారులు అరెస్టు చేశారు. వీరు ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రభాకర్‌రావును ప్రశ్నించనున్నారు. ప్రభాకర్‌రావు ఈ కేసు నమోదైన సమయంలోనే అమెరికా వెళ్లారు. ఆ తర్వాత తిరిగి రాకపోవడంతో పోలీసులు ఆయన పాస్‌పోర్టు రద్దు చేయించారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు విచారణకు సహకరించేందుకు ఎమర్జెన్సీ ట్రావెల్ డాక్యుమెంట్‌తో ఆదివారం రాత్రి 8.20 గంటల సమయంలో ఎమిరేట్స్ విమానంలో దుబాయ్ మీదుగా హైదరాబాద్ చేరుకున్నారు. ఐజీ స్థాయిలో పదవీ విరమణ చేసిన అధికారి పోలీసు విచారణకు హాజరవుతుండటం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం.

## వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి.రావడం తో మక్తల్ లో ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు.

మొక్క చెల్లించుకున్న కాంగ్రెస్ నేత కావలి ఆంజనేయులు మేస్త్రీ



నివాస న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కి మంత్రి పదవి దక్కడంతో పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కావాలి ఆంజనేయులు మేస్త్రి సోమవారం స్థానిక పడమటి ఆంజనేయస్వామి దేవాలయంలో తన మొక్కును చెల్లించుకున్నారు. వాకిటి శ్రీ కి మంత్రి పదవి వస్తే 101 టెంకాయలు కొడతానని కావాలి ఆంజనేయులు మేస్త్రి మొక్కుకొనగా..ఆదివారం వాకిటి శ్రీహరి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడంతో... సోమవారం ఉదయం భార్యాపిల్లలతో కలిసి కావలి ఆంజనేయులు మేస్త్రి 101 టెంకాయలను స్వామివారికి సమర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ రవికుమార్, నాయకులు మందుల నరేందర్, కున్ని నాగేందర్, కల్లూరి గోవర్ధన్, గుంతలి రవి, బోయ నరసింహ, గార్లపల్లి అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నర్వ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్గా. పి రమేష్.



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా నర్వ పోలీస్ స్టేషన్కి పి. రమేష్ నూతన ఎస్ఐగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు విధులు నిర్వహించిన ఎస్ఐ కురుమయ్య బదిలీ కావడంతో ఈ మార్పు జరిగింది. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటానని రమేష్ పేర్కొన్నారు.

## ఆధునిక యుగంలో జర్నలిజం చరిత్రాత్మకమైన మార్పు లు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 09 నివాస్ న్యూస్ ప్రతినిధి

ఆధునిక యుగంలో జర్నలిజం చరిత్రాత్మకమైన మార్పు లు వస్తున్నాయని మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం నాంపల్లి లోని మీడియా అకాడమీ భవనంలో మేడ్చల్ మల్కాజ్గిరి లోని పాత్రికేయులకు రెండు రోజులపాటు శిక్షణ తరగతుల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయని ఆయన తెలిపారు, సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తలు సేకరణ సులభం అవుతుంది తెలిపారు, పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలని, తెలుగు వార్తలను సులువైన భాష లో వ్రాయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిజం గతం వర్తమానం భవిష్యత్తు మీడియా ధోరణులు , ఆధునిక యుగంలో మీడియాలో వస్తున్న మార్పుల గురించి వివరించారు. సోషల్ మీడియా, యూట్యూబ్ లో వస్తున్న వార్తలు క్షణాల్లో ప్రజల్లో వెళ్తున్నాయని తెలిపారు. సీనియర్ పాత్రికేయులు మార్కండేయ మాట్లాడుతూ నూతన టెక్నాలజీని వినియోగించుకొని పాఠకులను ఆకర్షించే విధంగా వార్తలను సేకరించాలని ఆయన వివరించారు, సీనియర్ జర్నలిస్ట్ గోవింద్ రెడ్డి మాట్లాడుతూ నేర వార్తల సేకరణ లో తీసుకోవలసిన జాగ్రత్తలు ,చట్టాలపై అవగాహన ఉండాలని, వార్తలు సేకరించే ముందు నిజనిర్ధారణ చేసుకొని చేసుకుని వ్రాయాలని ఆయన సూచించారు, అలాగే నేర వార్తలు లలో చేయాల్సినవి, చేయకూడనివి అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో మీడియా అకాడమీ సెక్రటరీ ఎన్. వెంకటేశ్వరరావు, మేనేజర్ శైలేశ్వర్ రెడ్డి , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట.






నివాస్ న్యూస్ పాల్వంచ

పాల్వంచ మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాండురంగాపురం తండా గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట శ్రీఅభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ పెద్దల సమక్షంలో అంగార వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో విశిష్ఠ అతిథిగా గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.హాథిరామ్ నాయక్ పాల్గొన్నారు.మాజీ సర్పంచ్ అజ్మీరా జగదీష్ మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో జరిగింది.విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో గ్రామ పెద్దలు బానోత్ చందర్ నాయక్, ఇస్లావత్ బాలు నాయక్ హరిలాల్ నాయక్, దేబా నాయక్, బానోత్ లక్పతి నాయక్,బానోత్ కుమార్, ఆంగోత్ నాగేష్, గుగులోత్ కిషోర్ యువకులు మహిళలు యువతి యువకులు స్థానిక ప్రజలు, భక్తులు పాల్గొని కార్యక్రమానికి విజయవంతం చేశారు.

## మానవత్వం పరిమళించిన వేళ... గిరిజన బిడ్డకు ఆర్థిక సహాయం

తాటి మంజీరాకు ఆర్థిక సహాయం చేసిన ఇల్లందు ఆదివాసీ హెల్ప్ లైన్



నివాస్ న్యూస్ ఇల్లందు

ఆదివాసీ ఉపాధ్యాయ, ఉద్యోగుల మరియు ఆదివాసీ హెల్ప్ లైన్ ఇల్లందు సేవలు అమోఘం..గత కొన్ని సంవత్సరాలుగా సేవలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివాసీ హక్కుల ఉద్యమ నేత తాటి రామారావు కుమార్తె మంజీరా కిడ్నీ సంబంధిత వ్యాధి డయాలసిస్ చికిత్సకు ఆర్థిక సహాయం కోసం ఆదివాసీ హెల్ప్ లైన్ ఇల్లందు,ఆదివాసీ ఉపాధ్యాయులు,ఉద్యోగుల సహకారంతో నలభై వేల రూపాయలు ఆర్థిక సహాయం హెల్ప్ లైన్ కార్యాలయం ఇల్లందులో పాపా తండ్రి కు అందజేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ హక్కుల ఉద్యమ నేత తాటి రామారావు కుమార్తె తాటి మంజీరా వయస్సు 13 సంవత్సరాలు 8వ తరగతి చదువుతున్నది గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధ పడుతూ పంజాగుట్ట నిమ్స్ హైదరాబాదులో చికిత్స పోందు తున్నది.ప్రస్తుతం ఆరోగ్యం విషమించడంతో రెండు కిడ్నీలు పని విధానం క్షీణించడంతో నిమ్స్ దవాఖానలో డయాలసిస్ చికిత్స చేస్తున్నారు.విషయం తెలుసుకున్న ఆదివాసీ హెల్ప్ లైన్ ఇల్లందు వారు ఆదివాసీ ఉపాధ్యాయులు, ఉద్యోగుల సహకారంతో డబ్బులు సేకరించి మంజీరా ఆరోగ్య ఖర్చుల కోసం అందజేశారు. అందజేసిన వారిలో ఆదివాసీ హెల్ప్ లైన్ వ్యవస్థాపకులు కబ్బాకుల రవి,హెల్ప్ లైన్ ప్రధాన కార్యదర్శి కుంజా కృష్ణ, సంయుక్త కార్యదర్శులు కొడెం కృష్ణ,కల్తీ రాంబాబు, కార్యదర్శి కొర్సా ఆదినారాయణ గలిగ రాంబాబు సభ్యులు బొర్రా రాంబాబు తదితరులు ఉన్నారు.

## గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో- ఘనంగా భగవాన్ బీర్స ముండా వర్ధంతి.



నూగురు వెంకటాపురం నివాస్ న్యూస్ జూన్ 9

గొండ్వాన సంక్షేమ పరిషత్ సంఘం ఆధ్వర్యంలో కొమరం భీం కాలనిలో బీర్స ముండా 125 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ.19వ శతాబ్దానికి చెందిన ఒక ప్రముఖ వనవాసీ ప్రజా నాయకుడు. ఆయన నేతృత్వంలో 19వ శాతాబ్దంలో చివరి సంవత్సరాల్లో ఉల్గులాన్ అనే పేరుతో ఒక గొప్ప ఉద్యమం నడిపించారనీ తెలిపారు.ముండా జనజాతి వారు బిర్సాను సాక్షాత్ భగవత్స్వరూపంగా భావిస్తారని గుర్తుచేశారు.సుగుణా ముండా, కర్మీ హాతుల కుమారుడైన బిర్సా, 1875 నవంబర్ 18వ తేదీన ఝార?ండ్ రాష్ట్రం రాంచీలో ఉలీహతు గ్రామంలో జన్మించారు. సాల్గా గ్రామంలో ప్రాథమిక విద్య తర్వాత ఆయన ఛైబాసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుకున్నారనీ. ఆయన ఆ సమయంలో ఎప్పుడూ బ్రిటిష్ పాలకుల అరాచకం వల్ల తన సమాజం ఎదుర్కొంటున్న దుస్థితి గురించి ఆలోచించేవారనీ అన్నారు.ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ ప్రసంగిస్తూ,ముండా జనజాతివారిని ఆంగ్లేయుల నుంచి విముక్తి చేసేందుకు ఒక ఉద్యమానికి నేతృత్వం వహించారని. కాలేజీలో, స్కూల్ లో జరిగే వక్తృత్వం, చర్చా కార్యక్రమాల్లో ఆయన ఎప్పుడూ వనవాసీల నీరు, అడవి, భూమి హక్కుల గురించి ఎంతో గట్టిగా వాదించేవారని తెలిపారు. ఆయన నేతృత్వంలో అనేక ఉద్యమాలు చేస్తూ 1900 జూన్ 9వ తేదీన బిర్సా తుది శ్వాస విడిచారని అన్నారు. ఆ విధంగా ఒక విప్లవాత్మకమైన జీవితం ముగిసిపోయింది. బిర్సా చేసిన పోరాటం వల్ల 1908లో చోటా నాగపూర్ కౌలు చట్టం అమల్లోకి వచ్చింది. నీరు, అడవి, భూమి పైన వారసత్వ హక్కుల పరిరక్షణ కోసం ప్రారంభమైన పోరాటాలు ఒక దాని తర్వాత ఒకటి కొనసాగుతూనే ఉన్నాయి. ఆయన స్ఫూర్తితో ఈనాడు ఆదివాసి సమాజ ఉద్యమ బాట పట్టాల్సి ఉంటుందని చట్టాలు జీవోల అమలుకై పోరాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జీఎస్పి కార్యకర్తలు పర్శిక బాబూరావు పూనెం కృష్ణ కొమరం భీం కాలని ఆదివాసులు పాల్గొన్నారు.

## దమాయిగూడ మున్సిపల్ పరిది లో 5 వ వార్డు లో ఇందిరమ్మ లబ్ధి దారులు పైళ్ల ప్రసన్న ముగ్గు పోయుట జరిగినది....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 09 నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమాయిగూడ మున్సిపల్ పరిది లో 5 వ వార్డు లో ఇందిరమ్మ లబ్ది దారులు పైళ్ళ ప్రసన్న ముగ్గు పోయుట జరిగినది ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మణిపాల్ రెడ్డి కొత్త భాస్కర్ గౌడ్ నాను నాయక్ తిరుపతి రెడ్డి బాల్ రెడ్డి రాజు ముదిరాజ్ పాల్గొన్నారు

## ప్రజావాణిలో స్వీకరించిన 70 ధరఖాస్తులు





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్,09 నివాస్ న్యూస్ ప్రతినిధి: ప్రజావాణిలో స్వీకరించిన ధరఖాస్తులను జాప్యం లేకుండా సత్వరమే పరిశీలించి పరిష్కరించాలను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి జిల్లా అదనపు కలెక్టరు (70) దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం ఉండకూడదని అదనపు కలెక్టరు స్పష్టం చేసారు. అదేవిధంగా తిరస్కరించే ధరఖాస్తుల గురించి అర్జీదారులకు ఎందుకు తిరస్కరిస్తున్నామనే విషయాన్ని తప్పనిసరిగా వివరంగా తెలియజేయాలని అధికారులకు సూచించారు.

స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మక్తల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర.లో వెంటనే వ్యాయామ ఉపాధ్యాయుడిని పి ఈ టీ నియమించాలి

### జీర్గల్ నగేష్ మాదిగ. ఏం ఆర్ పి ఎస్ జిల్లా బాధ్యులు



నివాస్ న్యూస్ ప్రతినిధి.నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర.లో దాదాపుగా 790 మంది విద్యార్థులు ఉండగా రెండు సంవత్సరాల నుండి వ్యాయామపి ఈ టీ ఉపాధ్యాయుడు లేక క్రీడారంగానికి, మానసిక ఉల్లాసానికి దూరం అవుతున్నారు. ఇక్కడ చదువుకోడానికి మక్తల్ చుట్టుపక్కల ఉండే వివిధ గ్రామాల నుంచి కూలి చేసుకునే తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిస్తే తమ పిల్లలకు చదువుతోపాటు ఆటపాటలలో రాణించడానికి అవకాశం ఉందనుకుంటే ఇక్కడ ఉండే ఫిజికల్ డైరెక్టర్ డిప్టేషన్ పై డి వై ఎస్ ఓ గా జిల్లా కేంద్రానికి వెళితే ఇక్కడ పేరొందిన పాఠశాలలో చదువుకునే బడుగు బలహీన వర్గాల పిల్లలు క్రీడా రంగానికి దూరం కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కాబట్టి వెంటనే వ్యాయామ పి ఈ టీ ఉపాధ్యాయుడిని నియమించాలని ఈరోజు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు గారికి వినతి పత్రాన్ని అందించడం జరిగింది.

## ఈవిఎం, వివిప్యాడ్ వేర్ హౌస్ గోడౌను ను సోమవారం జిల్లా కలెక్టరు/జిల్లా ఎన్నికల అధికారి గౌతంతో కలిసి ఛీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తనిఖీ చేసారు





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 09 నివాస్ న్యూస్ ప్రతినిధి:- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈవిఎం, వివిప్యాడ్ వేర్ హౌస్ గోడౌను ను సోమవారం జిల్లా కలెక్టరు/జిల్లా ఎన్నికల అధికారి గౌతంతో కలిసి ఛీఫ్ ఎలక్ట్రోల్ ఆఫీసర్ సుదర్శన్ రెడ్డి తనిఖీ చేసారు. ఈ సందర్భంగా సిఈఓ, జిల్లా ఎన్నికల అధికారి, పార్టీల ప్రతినిధుల సమక్షంలో వేర్ హౌజ్ సీల్ తెరిచి గోడౌన్ లోని ఈవిఎం, వివిప్యాడ్ లు భద్రపరిచిన పెట్టెలను పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లను భద్రపరిచిన పెట్టెలను తెరిచి పరిశీలించారు. ఈవిఎం, వివిప్యాడ్ లకు సంబంధించి భద్రత వివరాలను జిల్లా ఎన్నికల అధికారి సిఈఒకు వివరించారు. తనిఖీ అనంతరం వారి సమక్షంలోనే గోడౌన్ తాళం వేసి సీల్ చేయడం జరిగింది. ముందుగా జిల్లా ఎన్నికల అధికారి పూలమొక్కతో సిఈఓకు స్వాగతం పలికారు. ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, శామీర్ పేట్ ఎంఆర్ఓ యాదగిరిరెడ్డి, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కేసీ వేణుగోపాల్ను కలిసిన సీఎం రేవంత్



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9 తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తున్నారు. ఇందిరా భవన్లో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్తో భేటీ అయిన ఆయన స్థానిక ఎన్నికలు, అసంతృప్తులు, కార్పొరేషన్ ఛైర్మన్ల నియామకం, కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుపై చర్చిస్తున్నారు. అనంతరం ఖర్గేతో భేటీ కానున్న రేవంత్ మరో ముగ్గురిని క్యాబినెట్లోకి తీసుకోవడం, చీఫ్ విప్, ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణన అంశాలపై మాట్లాడనున్నారు.

## పాఠశాలల్లో సిబ్బంది కొరతను తీర్చడానికి వర్క్ అడ్జస్ట్మెంట్లను చేయాలని ఇచ్చిన ప్రభుత్వ ఉత్తర్వులను సవరించాలి: టీఎస్ యుటిఎఫ్ భద్రాద్రి జిల్లా కమిటీ



**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను అధిగమించడానికి ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు అ శాస్త్రీయంగా ఉన్నాయి.ఆ ఉత్తర్వుల యందు కింది మార్పులు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ కోరుతుంది.ముందుగా మండల స్థాయిలో ఎంఈఓ మరియు కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల ద్వారా మిగులు ఉపాధ్యాయుల ను గుర్తించి అవసరమైన అదే కాంప్లెక్స్ లో సర్దుబాటు చేయాలి. ఒకవేళ అదే కాంప్లెక్స్ లో అవసరం లేకపోతే అదే మండలంలో సర్దుబాటు చేయాలి.ఉపాధ్యాయ పోస్టుల సర్దుబాటు ప్రక్రియ మొత్తం జూలై మొదటి వారంలో చేపట్టాలి. ఎందుకంటే ఈ నెల 12 నుండి పాఠశాలలో ఎన్రోల్మెంట్ జరుగుతుంది.కావున ఎన్రోల్మెంట్ కు అనుగుణంగా ఉపాధ్యాయుల సంఖ్యను నిర్ధారించాల్సి ఉంటుంది. కనుక జులై మొదటి వారంలో వర్క్ అడ్జస్ట్మెంట్ చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో 11 నుంచి 60 మంది వరకు ఇద్దరు ఉపాధ్యాయుని మాత్రమే ఉండాలని చెప్పడం జరిగింది. కానీ 60 మందికి ఇద్దరు ఉపాధ్యాయులు అనడం అశాస్త్రీయంగా ఉంది. ఆ సంఖ్యను 40 కి తగ్గించాలని కోరుతున్నాం.అదేవిధంగా ఉన్నత పాఠశాలలో మొత్తంగా కాకుండా మీడియం వారీగా ఉపాధ్యాయుల సంఖ్యను నిర్ధారించాలి. 100కు పైబడిన సంఖ్య కలిగిన ఉన్నత పాఠశాలల్లో మినిమంగా ఇద్దరు సబ్జెక్టు ఉపాధ్యాయులు ఉండే విధంగా చూడాలని కోరుతున్నాం.వర్క్ అడ్జస్ట్మెంట్లన్నీ కూడా ఉపాధ్యాయుల అవసరం అయిన పాఠశాలలకు మాత్రమే కేటాయింపు చేసే విధానం పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ విధానం వలె ఉండవలెనని కోరుతున్నాం. గత సంవత్సరం నిర్వహించిన అన్ని రకాల వర్క్ అడ్జస్ట్మెంట్లను పునః పరిశీలన చేయాలి, వారిని కూడా నూతన ఎన్రోల్మెంట్ కనుగుణం గా మార్పులు చేయాలని కూడా కోరుతున్నాం. వర్క్ అడ్జస్ట్మెంట్ చేసేటప్పుడు జూన్ 30 వరకు ఉండే పదవీ విరమణ ఖాళీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.వర్క్ అడ్జస్ట్మెంట్ చేసేటప్పుడు విద్యార్థుల సంఖ్య ను మాత్రమే పరిగణించి పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని టీఎస్ యుటిఎఫ్ తరఫున కోరుతున్నాం.ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా వర్క్ అడ్జస్ట్మెంట్ చేయాలని కోరారు.వినతి పత్రం అందించిన వారిలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, పాల్వంచ మండల అధ్యక్షులు ఏ విజయభాస్కర్ ఉన్నారు.

## కాళేశ్వరం కమిషన్ విచారణపై ఈటల సంచలన వ్యాఖ్యలు

**కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం తనకేంటని ప్రశ్న**
**కేబినెట్ లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏమీ జరగదని వెల్లడి**
**తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఈటల**



**హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 9**

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం తనకు లేదని బీజేపీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈటల.. కేసీఆర్ ను రక్షించేందుకే వాస్తవాలను దాచిపెట్టారన్న ఆరోపణలపై మాజీ మంత్రి స్పందించారు. ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నానని, ఆ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటిలో తన పాత్రను కమిషన్ ముందు వెల్లడించినట్లు చెప్పారు. ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్గ ఉప సంఘం లేకుండా కాళేశ్వరం ప్రాజెక్టే లేదని తెలిపారు. కాళేశ్వరంలోని అనేక ప్రాజెక్టుల రీడిజైనింగ్ను కేబినెట్ సబ్ కమిటీ సూచించింది. త్వరలోనే అన్ని జీవోలు, సబ్ కమిటీ నిర్ణయాలు, సూచనలు బయటపెడతా అని చెప్పారు.

మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై

కాళేశ్వరం ప్రాజెక్టు అంశం అసలు కేబినెట్ ముందుకే రాలేదంటూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేసిన వ్యాఖ్యలను ఈటల రాజేందర్ కొట్టిపారేశారు. కేబినెట్లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏదీ జరగదని గుర్తుచేశారు. అలాంటిది కాళేశ్వరం ప్రాజెక్టుపై కేబినెట్ చర్చించలేదనడం సరికాదని అన్నారు. ప్రాజెక్టు విషయంలో తీసుకున్న ప్రతీ నిర్ణయంపై కేసీఆర్ అందరితో సంతకాలు తీసుకున్నారని చెప్పారు. ఈ విషయం అప్పటి మంత్రులు తుమ్మల, జూపల్లి, కడియం శ్రీహరిలకు కూడా తెలుసని అన్నారు. కాంగ్రెస్ నేతలకు దమ్ముంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు.

## హైదరాబాద్ నుంచి వన్ డేలో తిరుపతి టూర్ ఉదయం 7కు బయల్దేరితే, సాయంత్రం 8కి ఇంటికి




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9**

తిరుమల శ్రీవారి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. హైదరాబాద్ నుండి ఒక్కరోజులోనే తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకుని తిరిగి వచ్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. ఉదయం 7 గంటలకు బయలుదేరి, దర్శనం అనంతరం రాత్రి 8 గంటలకు తిరిగి చేరుకునేలా రూపొందించారు. ఈ ప్యాకేజీ ధర రూ.12,499 కాగా, రెండు రోజుల ప్యాకేజీ కూడా అందుబాటులో ఉంది. మరిన్ని వివరాల కోసం తెలంగాణ టూరిజం వెబ్సైట్ను సందర్శించవచ్చు. తిరుమల శ్రీవారి భక్తులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఒక్క రోజులోనే తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శించుకుని.. తిరిగి వచ్చేందుకు ప్రత్యేక ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. సాధారణంగా తిరుమల శ్రీవారిని దర్శించుకుని తిరుగు ప్రయాణం కావాలంటే ఎంత లేదన్నా రెండు రోజుల సమయం పడుతుంది. విమానంలో వెళ్తే తిరుమలకు త్వరగా చేరుకోవచ్చు. కానీ అక్కడ భక్తుల రద్దీని బట్టీ దర్శనానికి పట్టే సమయం ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం వేసవి సెలవుల నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తిరుమలకు వెళ్తున్నారు. క్యూ కాంప్లెక్స్లు అన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. దర్శనానికి ఏకంగా 20 గంటల సమయం పడుతుందంటే.. భక్తుల రద్దీ ఏ రేంజ్లో ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈక్రమంలో తాజాగా తెలంగాణ ప్రభుత్వం.. శ్రీవారి దర్శనానికి వెళ్లాలనుకునే భక్తులకు శుభవార్త చెప్పింది. ఒక్కరోజులోనే తిరమల వెళ్లి దర్శనం చేసుకుని.. తిరుగు ప్రయాణం అయ్యేలా ఓ టూర్ ప్యాకేజీని తీసుకువచ్చింది. ఆ వివరాలు.. ఉదయం 7 గంటలకు హైదరాబాద్ నుంచి బయలు దేరితే.. తిరుమల వెళ్లి స్వామి వారిని దర్శనం చేసుకుని.. సాయంత్రం 8 గంటల వరకు తిరిగి ఇంటికి చేరుకునేలా దీన్ని రూపొందించింది. అయితే ఈ టూర్ ప్యాకేజీ ధరలు కాస్త భారీగానే ఉన్నాయి. ఒక్కరికి రూ.12,499లు చెల్లించాలి. దీనితో పాటుగా తెలంగాణ టూరిజం శాఖ మరో రెండు రోజుల టూర్ ప్యాకేజీలను కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది. దీని ధర రూ.15,499గా నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాల కోసం www.tourism.telangana.gob.in వెబ్సైట్కు వెళ్లి తెలుసుకోవచ్చు

దే తిరుమల టూర్ ఎలా ఉండనుంది..

ఈటూర్లో భాగంగా హైదరాబాద్ నుంచి తిరుమల వెళ్లాలనుకుంటే..

ఉదయం 6.55 గంటలకు విమానం ఎక్కితే.. 8 గంటలవరకు రేణిగుంటలో దిగుతాము.

అక్కడ నుంచి కారులో తిరుపతి హోటల్కు తీసుకెళ్తారు.

అక్కడకు వెళ్లి ఫ్రెషప్ అయిన తర్వాత.. కారులో తిరుమలకి తీసుకెళ్తారు.

మధ్యాహ్నం 1 గంటలోపు తిరుమల శ్రీవారి దర్శనం పూర్తి చేసుకుని.. తిరిగి తిరుపతికి చేరుకుంటారు

హెటల్కు వచ్చి గంటసేపు రెస్ట్ తీసుకోవచ్చు

తర్వాత తిరుచానూర్లో పద్మావతి అమ్మవారిని దర్శించుకోవచ్చు

ఆతర్వాత అటు నుంచి విమానాశ్రయం తీసుకెళ్తారు.

సాయంత్రం 6.35 గంటలకు రేణిగుంట విమానాశ్రయం నుంచి ఫ్లయిట్ బయలుదేరుతుంది

హైదరాబాద్ వచ్చే సరికి రాత్రి 7.45 గంటలకు దిగుతారు

ఇక తిరుపతి వన్ డే ఫ్లయిట్ టూర్ ప్యాకేజీ ధర ఒక్కొక్కరికి రూ.12,499లుగా నిర్ణయించారు.

ఈప్యాకేజీలో ఫ్లైట్ టికెట్, కారు ట్రావెల్ ఛార్జెస్,రెండు చోట్ల ప్రత్యేక దర్శనాలకు అవకాశం ఉంది.

## తెలంగాణ రేషన్ దారులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ సర్కార్అదిరిపోయే న్యూస్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ సరుకుల పంపిణీ సమయాన్ని ఈ నెల 30వ తేదీ వరకూ పొడిగించింది. ఈ నెల ఒకటో తేదీ నుంచి తెలంగాణలో రేషన్ దుకాణాలలో ఉచితంగా బియ్యాన్ని పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఒకేసారిమూడు నెలలకు సరిపడా రేషన్ బియ్యాన్ని అందించాలని నిర్ణయం తీసుకుంది. రానున్న మూడు నెలలు ప్రకృతి వైపరీత్యాలు వచ్చే అవకాశమున్నందున మూడు నెలల రేషన్ బియ్యాన్ని ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో ఒక్కొక్క రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యుడికి పద్దెనిమిది కేజీల బియ్యాన్ని అందిస్తుంది. కుటుంబంలో ఎంత మంది ఉన్నప్పటికీ అన్నిపద్దెనిమిది కేజీల బియ్యాన్ని ఇవ్వాలని నిర్ణయించింది.

మూడు నెలలకు ఒకేసారి ఇస్తుండటంతో

అయితే ఒకేసారి రేషన్ బియ్యం ఇస్తుండటంతో రేషన్ దుకాణాల వద్ద రద్దీ పెరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకూ క్యూ లైన్ లతో పడిగాపులు పడుతున్నారు. అనేక మంది జాగారం చేయాల్సి వస్తుంది. తీరా తమ వంతుకు వచ్చేసరికి స్టాక్ అయిపోతుండటంతో నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అందుకే ఈ నెల 30వ తేదీ వరకూ రేషన్ దుకాణాలు తెరిచే ఉంటాయని, అందరికి పంపిణీ చేయడానికి సరిపడా స్టాక్ రేషన్ దుకాణాల వద్ద ఉందని ప్రభుత్వం ప్రకటించింది. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రేషన్ కార్డులున్న వారందరికీ మూడు నెలలకు సరిపడా సన్న బియ్యాన్ని అందచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపింది.


గడువు పెంచడంతో

రేషన్ సరుకులను ఇచ్చే గడువును పెంచిన కారణంగా కొంత రద్దీ తగ్గుతుందని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణలో మొత్తం 90 లక్షలకు పైగా రేషన్ కార్డులున్నాయి. అందులో మూడుకోట్ల మందికి సన్నబియ్యాన్ని తెలంగాణ ప్రభుత్వం అందిస్తుంది. ప్రతినెల రేషన్ దుకాణాలకు రెండు లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సరఫరా చేస్తుంది. ఎక్కడా బియ్యం కొరత అంటూ లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. కొత్త రేషన్ కార్డులు వస్తే మరో ముప్ఫయి లక్షల మంది లబ్దిదారులు పెరిగే అవకాశముంటున్నారు. ఈ సన్నబియ్యం పథకం కోసం కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు మొత్తం 10,615 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాయి. రద్దీని తగ్గించేందుకు, అందరికీ రేషన్ బియ్యం అందేలా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## దమాయిగూడ మున్సిపాలి పరిధిలో కీసర వార్డ్ కార్యాలయాన్ని తొలగించవద్దని కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూన్, 09 నివాస్ న్యూస్ ప్రతినిధి:- దమాయిగూడ మున్సిపాలి పరిధిలో కీసర వార్డ్ కార్యాలయాన్ని తొలగించవద్దని కీసర గ్రామపంచాయతీ మాజీ వార్డ్ సభ్యులు కీసరగుట్ట మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.కీసర ఉమ్మడి గ్రామంలో కీసరగుట్ట,వన్నీగూడ కీసర దయారా,కాపు గూడెం మొత్తం దమ్మాయిగూడ మున్సిపాలిటీలో విలీనం చేశారు.కీసర వార్డు కార్యాలయం పాత గ్రామ పంచాయతీ ఆఫీసులో అధికారులు పాలన చేస్తున్నారు.కానీ ఇప్పుడు కీసర వార్డు కార్యాలయంలను కీసర నుండి తొలగిస్తున్నారు అని తెలిసింది.కీసర గ్రామంలో సుమారు 20 వేల జనాభా పేద ప్రజలు అనేక ఇబ్బందులు పడుతారని,ప్రజలు అధికారులకు దూరం అయ్యే విధంగా ఉంటాయి.కావున దయచేసి






దమ్మాయిగూడ మున్సిపాలిటీ ఉన్న కీసర వార్డు ను ఇక్కడే ఉంచి మా ప్రజలకు అధికారులు పాలన చేయాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కీసర గ్రామ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎర్ర సాయిలు, గ్రామ నాయకులు పండుగ రాజలింగం ముదిరాజ్బి తదితరులు పాల్గొన్నారు

## లంబాడీలకు మంత్రి పది రాకపోవడం తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్,...

**లంబాడీలకు మంత్రి పదవి ఇచ్చి మాట నిలబెట్టుకోవాలి!**
**మాజీ పార్లమెంట్ సభ్యులు అజ్మీర సీతారాం నాయక్ డిమాండ్**





హనుమకొండ జిల్లా జూన్ 9 నివాస్ న్యూస్ ప్రతినిధి:- భారతదేశంలో అనాదిగా ఆదిమ బంజారాలకు పేరు పొందినటువంటి వివిధ పేర్లతో పిలువబడుతున్నటువంటి వారు దాదాపు 12 కోట్లు ఒకే వేశ భాష భూషణం కలిగినటువంటి వారే బంజారా లు వారికి ఎంచుకున్న వృత్తులను బట్టి సుగాలీలు బంజారా సీట్లి వాళ్ళ బాజీ గారు ధన్గర్ లమన్ బంజారా గా పేర్లు వచ్చాయి ఆ చరిత్రను ఎవరు రూపుమాపలేరు ఆ చరిత్రతోనే దేశమంతా అనేక రాష్ట్రాలలో బంజారా లు జీవిస్తున్నారు అందులో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రెండుగా విడిపోయిన తర్వాత తెలంగాణలో మిగిలినటువంటి 10% గిరిజనులలో ఒకే వేష భాషలు ఉన్నటువంటి బంజారాలను దాదాపు 69 శాసనసభ నియోజకవర్గాలలో వ్యాప్తి చెంది ఉన్నారు అయితే రాష్ట్ర జనాభాలో 10% గా ఉన్నటువంటి గిరిజన జనాభాలు ఏడు శాతం ఈ బంజారా లో ఉన్నారు. వీరు ఇప్పటికీ ప్రభుత్వాలు తెలంగాణ ముఖ్యంగా తెలంగాణలో ప్రభుత్వాలను స్థాపించి అంటే ప్రభుత్వం ఏర్పడడానికి కావలసినటువంటి శక్తిసామర్థ్యాలు ఉన్నటువంటి బంజారా లు గతంలో చూస్తే ఏరియా శిక్షణ రిమూవల్ ద్వారా బంజారా లు అనేక సంవత్సరాలుగా ఆంధ్రలో ఉన్నటువంటి బంజారా లు గిరిజనులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడినప్పుడు ఆంధ్ర లో ఉన్నటువంటి లంబాడీలు గిరిజనులుగా సుగాలీలు గిరిజనులుగా రాజ్యాంగం ద్వారా ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి బంజారాలను గిరిజనులు కాలేక 20 సంవత్సరాలు ఇబ్బందుల పాలయ్యారు ఆ తర్వాత అనేక నిరసనలు పోరాటల ద్వారా అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ఏరియా రెస్టిక్స్ రిమోవెల్ బిల్ 108 ద్వారా ఉభయ సభలలో ఆమోదం పొంది తెలంగాణ ప్రజలను గిరిజనులు చేర్చారు అప్పటినుండి గిరిజనులు గిరిజనులుగా అవకాశాలు పొందుతూ ప్రభుత్వం రూపాయి ఇస్తే వాళ్ళు కష్టపడి ఇంకో రూపాయి కలుపుకొని స్థాయిలో వారి జీవిస్తున్న ఇప్పటికి వాళ్ళ జీవితాల్లో పెద్దగా మార్పు రాలేదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు ఈ ఒక వరంగల్ జిల్లాలోని మీరు ఎలక్షన్లలో చెప్పి వాళ్ళ ద్వారా గద్దెనెక్కిన తర్వాత వాళ్ళని మర్చిపోవడం బాధాకరం మీరు ఏమి అడుగుతున్నారు నన్ను మీరు మేధావి మీరు ఉద్యమకారులు ఎందుకు మీరు స్పందించాలంటే ఏం స్పందించాలి తెలంగాణ ఉద్యమంలో ఉద్యమ యోధుల జమానార్థాలుగా ఈ దేశమును అజ్మీర ప్రొఫెసర్ సీతారాం నాయక్ మొదటి పిహెచ్డి తీసుకొని సామాజిక సేవలో గోల్డ్ సేవ గోల్డ్ మెడల్ తీసుకున్న నన్ను కెసిఆర్ ఏం చేశారో చూశారు కదా పార్లమెంట్లో నేను చేయండి గిరిజల గురించి నేను మాట్లాడండి తెలంగాణ గిరిజనులలో ఈ లంబాడీల వల్లనే మేము ఇవ్వాలి అధికారంలో ఉన్నాం. ఇవాళ మీరు ఏమంటున్నారు కుల సమీకరణలు కులాల సమీకరణలను కులాలవారీగా సరైనటువంటి సమన్యాయం చేయాలంటున్నారు కదా మీరు గిరిజనుల పట్ల చేస్తుంది న్యాయమేనా ఇది సమానాయమైన ఇప్పుడు ముగ్గురు ఎస్సీ మిత్రులకు ఇచ్చింద్రు నిజంగా చరిత్ర మర్చిపో చరిత్ర మర్చిపోదు. ఒకసారి ఆలోచించండి మోడీ ఎంతమంది గిరిజ ఎస్సీలకు ఎస్టీలకు మంత్రులను ఇచ్చారు ఒకసారి ఆలోచించండి చూడండి ఆ చరిత్ర తీసుకోండి ఏమైంది మీరు నిన్నటి మీ లెక్కల ప్రకారం 11% గిరిజనులు ఏడున్నర శాతం లంబాడీలు ఉంటే మీరు ఒక మంత్రి పదవి ఇవ్వకుండా వారిని డిప్యూటీ స్పీకర్ కావాలండి ఆ స్పీకర్లు ఆ స్థాయి వాళ్ళు ఎందుకు వెళ్తారు ఆ పదవులు ఉన్నారు కదా మీరు అనుభవం ఉన్నవాళ్లు ఎవరికి అలా స్పీకర్లు డిప్యూటీ స్పీకర్ ఎవరు ఉంటారు రాజకీయంగా ఉద్దండులు బాగా అనుభవం ఉన్నటువంటి వాళ్ళకి ఇస్తే ఆ గౌరవం ఉంటుంది మంత్రి పదవి ఎందుకు ఇస్తలేరు అసలు మీరు నిజంగా కూడా నీకు ఎవరు ఆలోచన కాదు కానీ ఇప్పటివరకు గిరిజన మంత్రిత్వ శాఖ లేదు రివ్యూస్ లేవు ఏమన్నా అంటే కేంద్ర ముఖ్యమంత్రిగా గిరిజన శాఖ ఏం చేయాలి తాగమంటారా? ఏ ఉడకబెట్టుకొని తాగడానికి కలవాలంటే చుక్కలు చూపెడుతున్నారు మీరు కలుస్తున్నారు లంబాడీల ఓట్లతోని మీరు గద్దెనెక్కి మీరు లంబాడీలకు తీరని అన్యాయం చేసిరి రాష్ట్రం ఏర్పడ్డ అప్పటినుంచి తెలంగాణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే లంబాడీలు మంత్రులుగా ఉన్నారు తెలంగాణ కొరకు 36 మంది అసురుభాషినటువంటి బంజారాల కు మీరు మంత్రి పదవి ఇవ్వకపోవడం వలన ద్రోహం చేస్తున్నారు వాళ్ళని అన్యాయం చేస్తున్నారు ఇది మంచిది కాదు రెండు పదవులు ఇస్తే ఏందండి సీతక్కకి ఇచ్చారు చాలా సంతోషం ఆదివాసి వెనుకబడినటువంటి వర్గం ఒక లంబాడి నుంచి ఒక మంత్రికి ఇవ్వడానికి ఇంకా మూడు మంత్రులు ఖాళీ ఉన్నాయి ముఖ్యమంత్రి చేసిన దండుకొని అయినా నాశనం చేసిండు ఇవాళ నువ్వు బంజారా ద్వారా ఈ విధంగా వాళ్లకు ద్రోహం చేయడం ఇది మంచిది కాదు మిత్రులారా మీరు నన్ను పదేపదే అడుగుతా ఉన్నారు. మీ వాయిస్ నేను ప్రతిపక్షంలో ఉన్న కేంద్ర అధికారంలో ఉన్న పార్టీలో నన్నేం చేస్తే పార్టీ పరంగానే మాట్లాడుతున్నాడు ఎందుకంటే మీ జాతీయం చేస్తుంది నీ జాతిని నువ్వు కాపాడుకునే నాయకుడు ఎందుకని అంతవరకు ఈ జాతి లక్షల ఒకే వేష భాష భూషణం ఉన్నటువంటి బంజారా లు ఎందుకు చిన్న చూస్తున్నారు అంటే మనలో ఐక్యత లేకపోవడం లేదా మనకు చేతకాదు అనేటువంటి ధోరణి తప్ప రేవంత్ రెడ్డి ఇప్పటికన్నా మీరు చేసిన తప్పును సరి చేసుకోండి తెలంగాణలో ఒక లంబాడి బిడ్డ ఎవరికి మీ ఇష్టం యోగ్యులు మరకలే మచ్చ ఎలాంటి మరకలు లేనటువంటి వాళ్ళు మంచి వ్యక్తిని చూసి మీరు వెంటనే ఇవ్వండి చదువుకున్న వాళ్ళు ఉన్నారు గొప్ప గొప్ప వ్యక్తులను ఉన్నారు మీ దగ్గర ఉన్న ఎమ్మెల్యేలు ఉన్నారు ఎంపీలు ఉన్నారు మరి ఈ దుర్మార్గాన్ని మాత్రమే జాతి సహించదు మిమ్మల్ని క్షమించదు కూడా రాబోయే రోజులు ఇట్లనే జరుగుతే దీనిని ఒక ఇటీవలనే ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫోరం కూడా ఏర్పడింది వాళ్ళ దీని మీద తీవ్రంగా పనిచేస్తున్నారు వాళ్ళు అన్యాయం ఎదురుకోవడానికి తీవ్రంగా 3 యువకులు ఎరుకల వర్గాలకు సంబంధించిన వాళ్ళు ఒక జర్నలిజ ఒక జర్నలిస్ట్ అసోసియేషన్ ఏర్పడ్డది. వాళ్ళ దీన్ని తీవ్రంగా ఖండిస్తా ఉన్నారు కనుక వెంటనే ఇప్పటికైనా మీ తప్పును సరిదిద్దుకొని లంబాడి నుంచి ఒకరికి మంత్రి పదవి ఇవ్వవలసిందని నేను గట్టిగా డిమాండ్ చేస్తా ఉన్నాను మాజీ ఎంపీ అజ్మీర ప్రొఫెసర్ సీతారాం నాయక్

## గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధం !

అమరావతి :నివాస్ న్యూస్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల బదిలీలకు రంగం సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన జీఓ నేడో రేపో వెలువడే అవకాశాలున్నట్లు సమాచారం. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఉద్యోగులకు అకడమిక్ ఇయర్ ప్రారంభంలోనే బదిలీల ప్రక్రియ ప్రారంభం కానుండం పట్ల గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల్లో ఆనందోత్సాహాలు వ్యక్తమవుతున్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు.. ఈ నెల 10 నుంచి హెచ్ఆర్ఎంఎస్ పోర్టల్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించనుంది. బదిలీల కోసం దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 16 చివరి తేదీగా ఉంటుందని, ఈ నెల 22 నుంచి రెగ్యులేషన్ ఆధారంగా బదిలీల ప్రక్రియ ఉంటుందని ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. యూజర్ మాన్యువల్ ప్రకారం బదిలీల్లో పలు అంశాలను ప్రాధాన్యతగా ప్రభుత్వం తీసుకుంటున్నట్లు తెలిసింది. మ్యూచువల్, స్పౌజ్, మెడికల్ గ్రౌండ్స్, వికలాంగత్వం, తల్లిదండ్రులు ఆరోగ్య పరంగా పిల్లలపై ఆధారపడి ఉన్నవారు,

# బస్ పాస్ రేట్లను పెంచిన తెలంగాణ ఆర్టీసీ




హైదరాబాద్, నివాస్ న్యూస్ జూన్ 9

విద్యార్థులకు, సామాన్యులకు ఇక కష్ట కాలమేలి నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త బస్ పాస్ ధరలులి సాధారణ ప్రజలతో పాటు, స్టూడెంట్ పాస్ ధరలను పెంచిన ఆర్టీసీ 20 శాతం పైగా బస్ పాస్ రేట్లను పెంచిన ఆర్టీసీ

1150 ఉన్న ఆర్డినరీ పాస్ 1400 కు చేరింది

1300 ఉన్న మెట్రో ఎక్స్ ప్రెస్ పాస్ 1600 కు చేరింది

1450 ఉన్న మెట్రో డీలక్స్ పాస్ 1800 చేరింది.

# ట్రిమ్మర్‌కు ఛార్జింగ్ పెడుతుండగా విద్యుదాఘాతానికి గురై యువకుడు మృతి



జగిత్యాల జిల్లా నివాస్ న్యూస్ జూన్ 9

ఘటన జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం ముంజంపల్లిలో చోటుచేసుకుంది. బసంత్‌నగర్ ఎస్సై స్వామి, స్థానికుల కథనం మేరకు.. ముంజంపల్లికి చెందిన బొమ్మగాని తిరుపతి (32) ఉపాధిహామీ కూలీగా పనిచేస్తున్నారు. ఆదివారం ఉదయం అతను బాత్‌రూంలో ట్రిమ్మర్‌కు ఛార్జింగ్ పెడుతుండగా.. దానికి విద్యుత్తు సరఫరా అయింది. దీంతో విద్యుదాఘాతానికి గురై అతను కిందపడిపోగా కుటుంబ సభ్యులు ధర్మారంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. తిరుపతికి భార్య రేణుక, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ అరెస్ట్



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9

తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని ఈరోజు ఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో కొమ్మినేనిని అరెస్ట్ చేసిన పోలీసులు విజయవాడకు తరలిస్తున్నారు. అమరావతి మహిళలను కించపరిచిన కేసులో కొమ్మినేని శ్రీనివాస్ రావు, జర్నలిస్టు కృష్ణం రాజుపై కేసులు నమోదు అయిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల క్రితం సాక్షి ఛానెల్‌లో జరిగిన డిబేట్‌లో జర్నలిస్ట్ కృష్ణం రాజు.. అమరావతి దేవతల రాజధాని కాదు వేశ్యల రాజధాని అంటూ చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర కలకలం రేపాయి.

మహిళా సంఘాలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు, వివిధ పార్టీలకు చెందిన నేతలు ఈ వ్యాఖ్యలను ఖండించారు. మహిళలను కించపరిచిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో మహిళా సంఘాలు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో పాటు ర్యాలీలు నిర్వహించారు. పలు పోలీస్‌స్టేషన్‌లలో ఫిర్యాదులు చేశారు. దీంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. ముఖ్యంగా రాజధాని అమరావతిలోని మహిళలు ఈ వ్యాఖ్యలు చేసిన రోజే పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టారు. వెంటనే కొమ్మినేని శ్రీనివాస్, జర్నలిస్ట్ కృష్ణంరాజు ఇరువురిని అరెస్ట్ చేయాలంటూ తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జర్నలిస్ట్ కృష్ణం రాజు చేసిన వ్యాఖ్యలను సమర్థించే విధంగా కొమ్మినేని మాట్లాడారని రాజధాని మహిళలు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీన్ని పరిశీలించిన పోలీసులు.. సాక్షి ఛానల్‌లో వచ్చిన డిబేట్‌ను కూడా పరిశీలించారు. అనంతరం కేసును నమోదు చేశారు.

ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంతో పాటు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. అన్నీ కూడా నాన్‌బెయిలబుల్ సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడంతో వెంటనే అరెస్ట్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నిన్న (ఆదివారం) సాయంత్రం తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఈ కేసు రిజిస్టర్ అయ్యింది. వెంటనే ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్‌కు చేరుకుని ఈరోజు ఉదయం ఆయన నివాసంలోనే కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఆపై హైదరాబాద్ నుంచి విజయవాడకు తరలిస్తున్న పోలీసులు.. అక్కడి నుంచి తుళ్లూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లనున్నారు. అనంతరం గుంటూరు కోర్టు లేదా, మంగళగిరి కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది.

ఇక రాష్ట్ర వ్యాప్తంగా కూడా అనేక మంది మహిళా సంఘాలు, వివిధ రాజకీపక్షాలకు అనుబంధంగా ఉన్న మహిళా సంఘాలు, రాజకీయ పక్షాల నేతలు పెద్ద ఎత్తున ఈ వ్యాఖ్యలపై తీవ్ర నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మహిళపై వ్యాఖ్యలు చేసిన వారిని వెంటనే అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రైతులకు అలర్ట్ ఆ పథకాలు వర్తించాలంటే ఇది తప్పనిసరి



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9

కేంద్ర ప్రభుత్వం దేశంలోని రైతుల కోసం నూతనంగా ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి రైతుకు ఆధార్ కార్డు తరహాలో 14 అంకెలతో కూడిన విశిష్ట సంఖ్యను కేటాయించనున్నారు. దీనిని యూనిట్ ఫార్మర్ ఐడీ అని పిలుస్తారు. దీని ద్వారా రైతులకు సంబంధించిన అన్ని వివరాలను డిజిటల్ రూపంలో ఒక దగ్గర భద్రపరుస్తారు. పథకాల అమలును మరింత సమర్థవంతంగా నిర్వహించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ ప్రాజెక్టును రూపొందించారు.

ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవడం ఎలా?

ఫార్మర్ రిజిస్ట్రీ కోసం మండల పరిధిలో భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు మండలంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను కలిసి పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డుకు లింక్ ఉన్న మొబైల్ నెంబర్ ను అధికారులకు ఇవ్వాలి. రిజిస్టర్ మొబైల్ కు మూడు ఓటిపి రావడం జరుగుతుంది వాటిని వ్యవసాయ విస్తరణ అధికారికి తెలియజేయడం ద్వారా వాటన్నింటినీ ఎంట్రీ చేయడంతో 11 అంకెలతో కూడిన రైతు విశిష్ట సంఖ్య వస్తుంది.

కేంద్ర ప్రభుత్వ పథకాలకు తప్పనిసరి. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతుల కోసం చేపట్టే వివిధ సంక్షేమ పథకాలకు రైతు విశిష్ట సంఖ్య కీలకం కానుంది. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఫసల్ బీమా యోజన, పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులు విడుదల కావాలంటే రాబోయే రోజుల్లో రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి. అదేవిధంగా పంటల బీమా, సబ్సిడీలు, మౌలిక వసతుల కల్పన వంటి వాటిని సమర్థవంతంగా అమలు చేయాలంటే ఖచ్చితమైన రైతుల డేటా అవసరమని కేంద్రం భావిస్తోంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని ఈ యూనిక్ ఐడి ద్వారా వ్యవసాయ శాఖ డిజిటలీకరణ లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపొందించారు.

ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి– ఏవో

మండలంలో దాదాపు 20వేల మంది రైతులు ఉన్నారు. ఇప్పటివరకు కేవలం2 వేల లోపు రైతులు మాత్రమే ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్నారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలి. రిజిస్ట్రీ చేయించుకోవడం వల్ల రాబోయే రోజుల్లో కేంద్ర ప్రభుత్వ పథకాలు అందుకునేందుకు లబ్ధి పొందుతారు. అదేవిధంగా పథకాల ఫలాలు రైతులకే నేరుగా చేరే అవకాశం ఉంటుంది. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోని యెడల రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది.

# టెక్నికల్ కమిటీ నివేదిక మేరకే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం మాజీ మంత్రి హరీష్‌రావు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 09


కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీష్ రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు ఆయన్ని పీసీ ఘోష్, ప్రశ్నించారు ప్రాజెక్టు డిజైనింగ్ కారణాలను హరీష్ రావు వివరించారు. జస్టిస్ విచారణకు ముందుగా వాస్తవాలు చెబుతానని దైవసాక్షిగా మాజీ మంత్రి ప్రమాణం చేశారు. హరీష్ రావును ఓపెన్ కోర్టులో పీసీ గోష్ కమిషన్ విచారించింది. ప్రాజెక్టు రీ డిజైన్, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది. తుమ్మిడి హట్టి వద్ద చేవెళ్ల–ప్రాణహిత ప్రాజెక్ట్‌కు డిజైన్ చేసి ఎందుకు మార్చాల్సి వచ్చిందని కమిషన్ ప్రశ్నించింది. దానికి సుదీర్ఘమైన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు మాజీ మంత్రి. తుమ్మిడి హట్టి వద్ద ప్రాజెక్ట్‌ను నిర్మించాలని ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అందుకు సంబంధించిన డిజైన్‌ను తయారు చేసి పనులను కూడా ప్రారంభించిందని తెలిపారు. అయితే పనులను ప్రారంభించిన సమయంలో ఆనాడు మహారాష్ట్రలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అభ్యంతరాలు చెప్పిందని, ఆ సమయంలో మహారాష్ట్ర లోనూ, తెలంగాణలోనూ, సెంట్రల్‌లో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందన్నారు. కానీ అంతర్రాష్ట్ర ఒప్పందాలు కుదుర్చుకోవడంలో ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు. దాంతో తెలంగాణ ఏర్పాడ్డాక రాష్ట్రానికి నీళ్లు రావాడం కోసం ప్రాజెక్ట్ నిర్మాణానికి మహారాష్ట్ర అభ్యంతరాలు చెప్పడంతో ముందుకు వెళ్లే సాధ్యం కాని పరిస్థితుల్లో పెండింగ్ లో ఉన్న ప్రాణహిత ప్రాజెక్ట్ పై నిర్ణయం కోసం కమిటీని ఏర్పాటు చేసినట్లు కమిషన్ కు తెలిపారు మాజీ మంత్రి. ఆ ప్రాంతం లో ప్రాజెక్ట్ సాధ్యం కాదని కమిటీ నివేదిక ఇచ్చిందని, అలాగే నీటి లభ్యత లేదని సీడబ్ల్యూసీ కూడా నివేదిక ఇచ్చిందని, అలాగే ఎక్స్‌పర్ట్ కమిటీ కూడా కీలకమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఆ స్థలాన్ని మార్చి తుమ్మడి హట్టి నుంచి మేడిగడ్డకు మార్చాలని... మూడు బ్యారేజీలు నిర్మించాలని టెక్నికల్ కమిటీ నివేదిక మేరకే కొత్తగా కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించినట్లు చెప్పుకొచ్చారు.

# మహిళల వ్యక్తిత్వంపై దాడిని ఉపేక్షించేది లేదు

## రాజకీయ, మీడియా ముసుగులో మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై అత్యంత కఠిన చర్యలు : సీఎం చంద్రబాబు

## రాజధాని ప్రాంత మహిళలపై వికృత వ్యాఖలను ఖండించిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 9



ఆడబిడ్డలను గౌరవించే సంస్కృతి మనది. స్త్రీమూర్తులను ఆరాధించే సమాజం మనది. ఇది మన సంప్రదాయం. మన భారతీయ జీవన విధానం. ముఖ్యంగా మన తెలుగు ప్రజల విషయానికి వస్తే ఆడబిడ్డను, అమ్మను ఎంతో ఆదరణతో చూస్తాం. అలాంటి మన రాష్ట్రంలో రాజకీయ కక్షతో, మీడియా విశ్లేషణల పేరుతో నిస్సిగ్గుగా ఏకంగా మన తల్లులు, చెల్లెళ్లపై దారుణ వ్యాఖ్యలు చేయడం క్షమించరాని నేరం. వాళ్లు ఎప్పుడూ అనుసరించే ఈ విష సంస్కృతిపై తిరుగుబాటుగా గత ఎన్నికల్లో ప్రజలు తీర్పు ఇచ్చినా వారి వైఖరిలో మార్పు రాలేదనేది సుస్పష్టం. రాజధాని గురించి, ఆ ప్రాంత మహిళల వ్యక్తిత్వాలను అవమానించేలా వేశ్యలు అంటూ చేసిన దారుణ వ్యాఖ్యలను ఉపేక్షించే ప్రసక్తే లేదు. రాజకీయ, మీడియా ముసుగులో జరుగుతున్న ఇటువంటి వికృత పోకడలను తీవ్రంగా ఖండిస్తున్నాను. తన సొంత మీడియా చానల్ ద్వారా జరిగిన ఈ దారుణాన్ని ఒక మాజీ ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ఇప్పటికీ ఖండించకపోవడం, స్త్రీ జాతికి క్షమాపణ చెప్పకపోవడం మరింత విచారకరం. రాజధానిపై విషం చిమ్మే కుట్రలో గట్టు దాటి మహిళల మనోభావాలను గాయపరచిన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకుంటాం. గత విధ్వంస ప్రభుత్వం పై రాజధాని మహిళల పోరాటాన్ని మనసులో పెట్టుకుని ఆ ప్రాంత మహిళలపై ఉద్దేశ్యపూర్వకంగా, నీచాతినీచంగా చేసిన ఈ వ్యాఖ్యలు మొత్తం మహిళా సమాజాన్నే అవమానించడం. మహిళలను గౌరవించే, వారి ఆత్మగౌరవానికి అండగా నిలిచే కూటమి ప్రభుత్వం ఈ నీచ సంస్కృతికి చెక్ పెట్టే బాధ్యత తీసుకుంటుంది.

# ములుగు జిల్లాలో మైక్రోఫైనాన్స్ మాఫియా ప్రకంపనలు..!

## "రక్తం పీలుస్తున్న వడ్డీ వ్యాపార మృగాలు !" - పిట్ట శ్రీనివాస్ రెడ్డి సుప్రీంకోర్టు న్యాయవాది

నూగురువెంకటాపురం మండలం – ములుగు జిల్లా

కథనం –నివాస్ న్యూస్ –జూన్ 9



"10% వడ్డీ పేరిట ఆస్తులు కబళింపు ప్రజల కన్నీళ్లపై వ్యాపారం!"

శాతం శాతం వడ్డీతో వాడిపెట్టి చివరికి ఇంటి తలుపు కూడా తెరిపించకుండా అల్లగించిన కొల్లగొట్టిన వాస్తవాలు బయటపడుతున్నాయి.

5% నుండి 10% వడ్డీతో అప్పులు ఇచ్చి, ఏడాదిలో రెట్టింపు వసూలు చేసి, అసహాయ ప్రజలను, రైతులను, ఉద్యోగులను ఒడిపట్టుకొని ఆస్తులు, భూములు, భవనాలు, బంగారం లాక్కుంటున్న గోడ వర్తి నరసింహ మూర్తి, ముదుంబా శ్రీనివాస్ లాంటి మైక్రోఫైనాన్స్ మాఫియాలపై ఇకపై ప్రజలు మౌనంగా ఉండబోవడంలేదు!

చట్టాలకు తూట్లు – షెడ్యూల్ 5 ఏజెన్సీ ప్రాంతాల్లో చట్టవిరుద్ధ వ్యాపారం!

ఈ వ్యవస్థ ఏ ప్రైవేట్ బ్యాంక్ కిందనూ రిజిస్టర్ కాలేదు.

ఇది రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు, షెడ్యూల్ 5 ప్రాంతాల్లో మైక్రో ఫైనాన్స్ వ్యాపారాలపై ఉన్న నిషేధాలకు పూర్తిగా విరుద్ధం.

అది తేలికపాటి నేరం కాదు – ఇది సామాజిక హత్యకు సమానం!

మహిళల నుండి బంగారం, రైతుల నుండి భూములు – నేరాల పర్వం!

వివరాల్లోకి వెళ్తే:

ఎన్నో మహిళలు బంగారం ఇచ్చి అప్పు తీసుకుని చివరికి ఆ బంగారం తిరిగే దారి మరిచిపోయారు.

కొందరు రైతులు అప్పుగా తీసుకున్న డబ్బు కారణంగా తమ పంట పొలాలను కోల్పోయారు.

కొందరు ఉద్యోగులు పనిలో సమస్యలు ఎదుర్కొనడం, ఆరోగ్య చికిత్సలు, పిల్లల చదువు కోసం అప్పులు తీసుకుని, తర్వాత రుణ భారం తట్టుకోలేక కుప్పకూలిపోయారు.

నేర చరిత్రతో కదులుతున్న వ్యక్తులు!

ఈ మాఫియా గుంపు ఎన్నో సివిల్ – క్రిమినల్ కేసుల్లో నిందితులు కాగా, ఇంకా బయట తిరుగుతున్నారంటే చట్టం ముందు ప్రజల న్యాయం ఇంకా నిద్రలో ఉందా? అన్న ప్రశ్న ప్రజల ముందుంది.

ప్రజల ఘోర విజ్ఞప్తి – రౌడీషీట్ కాదు, (పిడి)యాక్ట్ అమలు చేయండి!

ఒక్క రౌడీషీట్‌తో కాదు%

%ఇలాంటివారిని ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ కింద అరెస్ట్ చేసి నేరస్తుల జాబితాలో చేర్చి జైలుకు తరలించాలని ప్రజల వినతులు వెల్లువెత్తుతున్నాయి.

అసలైన న్యాయం అంటే ఇదే!

అక్కడే ప్రజల శ్వాసకు ఊపిరి వస్తుంది.

ప్రజల ప్రశ్న – "ఇది డబ్బు అప్పుకా లేక బలవంతపు దోపిడీనా?"

ప్రజల తీర్పు – "పట్టించుకోని పాలకుల చేతనై న్యాయం జరగదా?"

చట్టాన్ని ఎదిరిస్తే... ప్రజల గళం గర్జిస్తుంది!


ఈ బాధితులు రాజకీయ నేతలు కావచ్చు లేదా కార్పొరేట్లు కాదు వీరంతా మా గ్రామంలో జీవిస్తున్న సహజీవులు, పక్కింటి వాళ్లు, మనవాళ్లు!

వాళ్లపై దాడి అంటే మన జీవనంపై దాడి!

మౌనంగా ఉంటే... రేపటి బాధితుడు మనమే కావచ్చు!

# వివాహేతర సంబంధం.. ప్రియురాలి మృతిని తట్టుకోలేక ప్రియుడి ఆత్మహత్య

మెదక్ జిల్లా నివాస్ న్యూస్



జూన్ 9వివాహేతర సంబంధం పెట్టుకున్న ఇద్దరు వివాహితులు ఒకరి తర్వాత మరొకరు ఆత్మహత్య తొలుత ప్రియురాలు ఆత్మహత్య చేసుకోగా.. ఆమె అంత్యక్రియులు జరిగే లోపే బలవన్మరణానికి పాల్పడ్డ ప్రియుడు మెదక్ జిల్లా హవేళిఘనపూర్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన నరేష్ (31)కు భార్య, ఇద్దరు పిల్లలు అయితే, అదే గ్రామానికి చెందిన మరో వివాహితతో అతనికి కొంతకాలంగా వివాహేతర సంబంధం పెట్టుకున్న నరేష్.. సదరు వివాహితకు సైతం భర్త, ఇద్దరు పిల్లలు వీరి వ్యవహారం బయటపడడంతో గతంలో పంచాయితీ పెట్టి మందలించిన పెద్ద మనుషులు అయితే, కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతూ ఇంట్లో ఎవరూ లేని సమయంలో జూన్ 2న పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసిన సదరు వివాహిత మరుసటి రోజు ఇంటికి వచ్చిన కుటుంబసభ్యులు ఆమెను గమనించి ఆసుపత్రికి తరలించగా.. నాటి నుంచి చికిత్స పొందుతూ శనివారం రాత్రి మృతిచెందిన వివాహిత ఈ విషయం తెలుసుకున్న ఆమె ప్రియుడు నరేష్.. తన ప్రియురాలి దహన సంస్కారాలు జరుగుతున్న సమయంలోనే లింగ్సాన్ పల్లి శివారులోని అటవీ ప్రాంతంలో ఉరి వేసుకొని ఆత్మహత్య

## ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీ.ఎం.బంజర్ లో జాతీయ రహదారి పై రోడ్డు ప్రమాదం



**ఖమ్మం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 9**

స్కూటీ ని ఢీ కొట్టిన లారీ...స్కూటి పై ప్రయాణిస్తున్న పంచాయితీ కార్యదర్శి బాణోత్ సోనాలి(33) అక్కడికక్కేడే మృతి... మృతురాలి పై నుండి లారీ వెళ్ళటంతో శరీర భాగాలు నుజ్జు నుజ్జు అయ్యాయి.. మృతురాలు పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో పంచాయితీ కార్యదర్శిగా పని చేస్తుంది.. కల్లూరు మండలం నుండి విధులకు హాజర్ అవ్వటానికి స్కూటీ పై పెనుబల్లి వస్తుండగా చోటు చేసుకున్న ప్రమాదం..

## పెళ్లి మండపంలోనే భర్తను చెప్పుతో కొట్టిన భార్య సినిమాను మించిన ట్విస్ట్



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9**

రెండో పెళ్లికి సిద్ధమైన భర్తకు భార్య తగిన శిక్ష విధించింది. అందరూ చూస్తుండగానే పెళ్లి మండపానికి వెళ్లి చెప్పుతో కొట్టింది. కర్ణాటకలోని చిత్రదుర్గలో జరిగిన ఈ ఘటన సంచలనంగా మారింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ మధ్య కాలంలో పెళ్లి చేసుకోవడానికి అమ్మాయిలు దొరకడం కష్టంగా మారిన సంగతి తెలిసిందే. అలాంటి సమయంలో ఇక్కడ ఒక వ్యక్తి రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇప్పటికే వివాహం చేసుకున్నప్పటికీ కట్నం కోసం దురాశతో మొదటి భార్యకు తెలియకుండా రెండో మ్యారేజ్ చేసుకోవడానికి రెడీ అయ్యాడు. కానీ అతడి ప్లాన్ బెడిసి కొట్టింది. ఈ విషయం అతని భార్యకు తెలియడంతో.. ఆమె పెళ్లి మండపానికి వెళ్లి అతన్ని అందరి ముందు చెప్పుతో కొట్టింది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పూర్తి వివరాల్లోకి వెళితే..

కట్నం కోసం సెకండ్ మ్యారేజ్

చిక్కమగళూరు జిల్లా అరసికెరెలోని తిప్పఘట్టకు చెందిన కార్తీక్ అనే వ్యక్తికి నాలుగేళ్ల క్రితం తనూజ అనే అమ్మాయితో వివాహం జరిగింది. అయితే అతడికి కట్నం ఆశ ఎక్కువవడంతో కార్తీక్ మొదటి భార్యకు తెలియకుండా రెండో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో కర్ణాటకలోని చిత్రదుర్గలోని కోటేనాడులోని గాయత్రి కల్యాణ మంటపంలో మ్యారేజ్ సెట్ చేశాడు.

## తెలంగాణలో దారుణం భార్య కాపురానికి రావడం లేదని భర్త సూసైడ్



సిద్ధిపేట జిల్లా నివాస్ న్యూస్ జూన్ 9సిద్ధిపేట జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. భార్య కాపురానికి రావడంలేదని భర్త ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన సంచలనంగా మారింది. కిరణ్‌కు 5ఏళ్ల క్రితం లవ్‌మ్యారేజ్ అయింది. ఈమధ్య ఇద్దరికీ మనస్పర్థాలు రావడంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోవడంతో సూసైడ్ చేసుకున్నాడు. ఇద్దరూ ప్రేమించుకున్నారు. పెళ్లి కూడా చేసుకున్నారు. ప్రేమ వివాహానికి గుర్తుగా ఇద్దరు పిల్లలు. హ్యాపీగా జీవిస్తున్నారనుకున్న దంపతుల మధ్యలోకి మనస్పర్థాలు వచ్చాయి. అవి కాస్త పెరగడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో మనస్తాపానికి గురైన భర్త ఉరివేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. తెలంగాణలోని సిద్ధిపేట జిల్లాలో జరిగిన ఘటన సంచలనంగా మారింది. పూర్తి వివరాల్లోకి వెళితే..

భార్య కాపురానికి రావడం లేదని

సిద్ధిపేట జిల్లా జగదేవపూర్ మండలంలోని నిర్మల్ నగర్ గ్రామానికి చెందిన కర్రె కిరణ్ (27)కు గత 5 ఏళ్ల క్రితం లవ్ మ్యారేజ్ జరిగింది. అప్పటి నుంచి జగదేవపూర్‌లోనే నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఇలా భార్య, పిల్లలతో హ్యాపీగా జీవితాన్ని గడిపేశాడు. అయితే ఇటీవల కాలం నుంచి భార్య భర్తల మధ్య మనస్పర్థాలు తలెత్తాయి.

దీంతో అవి కాస్త ఎక్కువ కావడంతో కిరణ్ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. రోజులు గడుస్తున్న కొద్దీ ఆమె తిరిగి కాపురానికి రాకపోవడంతో కిరణ్ తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. దీంతో తన ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని సూసైడ్ చేసుకున్నాడు. వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు అతడ్ని హాస్పిటల్‌కు తరలించారు. కానీ కిరణ్ అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## మందుబాబులకు మంచి కిక్కిచ్చే వార్త..బీరు,మద్యం ధరలు తగ్గబోతున్నాయిఇక పండగే పండగ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9**

తెలంగాణలో మద్యం వినియోగదారులకు త్వరలో ఊరట కలిగే అవకాశం కనిపిస్తోంది. మార్కెట్ వర్గాలు, అధికార వర్గాల అంచనాల ప్రకారం మద్యం ధరలు తగ్గే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు కారణం రాష్ట్ర మద్యం మార్కెట్‌లో కొత్త బ్రాండ్ల ప్రవేశం పెరగడమే తాజాగా తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ (టి జి బి సి ఎల్) విడుదల చేసిన నోటిఫికేషన్‌కు భారీ స్పందన రావడంతో 92 కంపెనీలు మొత్తం 604 కొత్త మద్యం బ్రాండ్లను ప్రవేశపెట్టేందుకు ఆసక్తి చూపాయి. ఇందులో 331 బ్రాండ్లు దేశీయవైనా, 273 విదేశీ బ్రాండ్లు కావడం విశేషం. ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న 45 కంపెనీలతో పాటు, 47 కొత్త కంపెనీలు కూడా రంగంలోకి దిగడం పోటీని పెంచుతోంది.

ధరలు కూడా తక్కువయ్య

ఈ పోటీ వల్ల వినియోగదారులకు మద్యం ఎంపికలు పెరగడమే కాకుండా, ధరలు కూడా కాస్త తక్కువయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా బీర్ సరఫరాలో గతంలో తలెత్తిన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం యునైటెడ్ బ్రూవరీస్ లిమిటెడ్ తో చర్చలు జరిపింది. రూ.658 కోట్ల బకాయిల సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టిన తరువాత కింగ్‌ఫిషర్, హైనెకెన్ వంటి బ్రాండ్లు తిరిగి అందుబాటులోకి వచ్చాయి.

ప్రస్తుతం రాష్ట్రానికి మద్యం అమ్మకాలు ముఖ్య ఆదాయ వనరుగా మారాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఎక్సైజ్ శాఖ రూ.34,600 కోట్ల ఆదాయం పొందింది. ఇప్పుడు కొత్త బ్రాండ్ల రాకతో వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు, కంపెనీల మధ్య పోటీ ఏర్పడుతుంది. దీనివల్ల మార్కెట్ స్థిరపడడమే కాక, ధరలు తగ్గే అవకాశం కూడా ఏర్పడుతోంది.

10 రోజుల వ్యవది

అంతేకాకుండా, దరఖాస్తుల ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్‌లో నిర్వహిస్తూ, ప్రజాభిప్రాయాల కోసం 10 రోజుల వ్యవధి ఇవ్వడం కూడా పారదర్శకతకు దోహదం చేస్తోంది. కమిటీ సూచనల ఆధారంగా ధరల సవరణపై నిర్ణయం తీసుకునేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.


## సాక్షి కార్యాలయాన్ని ముట్టడించిన అమరావతి మహిళలు



**అమరావతి నివాస్ న్యూస్ జూన్ 9**

సాక్షి డెబిట్ లో రాజధాని మహిళను ఉద్దేశించి వాడిన అసభ్యకర పదజాలాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్నాయి కూటమి పార్టీల మహిళతో పాటు రాజధాని ప్రాంతం మహిళలు రోడ్లెక్కి ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు నేపథ్యంలో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. ఇక విజయవాడలోని సాక్షి కార్యాలయాన్ని మహిళలు ముట్టడించారు. సాక్షి కార్యాలయం బోర్డును సైతం మహిళలు ధ్వంసం చేశారు.సాక్షి మీడియాలోని చర్చ కార్యక్రమంలో జర్నలిస్ట్ కృష్ణంరాజు మాట్లాడుతూ.. రాజధాని వేశ్యల రాజధాని అంటూ వ్యాఖ్యానించారు. ఈ వ్యా ఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సాక్షిలో ప్రసారమైన చర్చ వేదికలో కొమ్మినేని సైతం ఈ వ్యాఖ్యలను ఖండించలేదు. దీంతో ఆయనపై ప్రజలు మండిపడుతున్నారు. అదీకాక ఈ వ్యవహారంలో కొమ్మినేని, కృష్ణంరాజుతో పాటు సాక్షి యాజమాన్యం పై కేసు నమోదు చేశారు.

## ఏపీ ప్రభుత్వ సలహాదారుగా కొమ్మెర అంకారావు నియామకం



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

ADVISORS - Appointment of Sri K.Anka Rao, as Advisor to Government of Andhra Pradesh (Afforestration) - Orders -Issued.

GENERAL ADMINISTRATION (POLL.A) DEPARTMENT

G.O.RT.No. 1128 Dated: 09-06-2025
Read:

G.O.Rt.No. 2344, G.A.(Political.A) Dept, dt:23.10.2019.

***

ORDER:

Government hereby appoints Sri K.Anka Rao, as Advisor to Government of Andhra Pradesh (Afforestation), initially for a period of two years from the date of assumption of charge of the post or till the necessity of the post ceases whichever is earlier.

2. The terms and conditions of appointment of the above Advisor shall be issued separately.

3. The Environment, Forest, Science & Technology Department, shall take further necessary action, accordingly, in the matter.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)
K. VIJAYANAND
CHIEF SECRETARY GOVERNMANT

To
Sri K.Anka Rao.
Environment, Forest, Science & Technology Dept., A.P.Secretariat.
Copy to:
All Departments of Secretariat.
All Heads of the Departments
All Collectors and District Magistrates
P.S. to Principal Secretary to C.M.
PS to Deputy CM for PR & RD, RWS & EFS & T Dept.
P.S to Chief Secretary to Govt.
P.S to Prl. Secretary to Govt (Poll).
The Deputy Pay & Accounts Officer, A.P. Secretariat.
The Accountant General, A.P., Vijayawada
SF/SC (2857715)

//FORWARDED::BY ORDER//



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూన్ 9**

ఏపీ ప్రభుత్వం మరో సలహాదారును నియమించింది. కొమ్మెర అంకారావు అలియాస్ ఏ కొమ్మెర జాజి అడవుల పెంపకం సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నల్లమల అడవిలో ప్లాస్టిక్ ఏరివేత ఒక యజ్ఞంలా నిర్వహించిన చరిత్ర ఈయనకి ఉంది. ఇటీవల పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు అంకారావును ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తున్నట్టు ప్రకటన చేశారు.

## మీడియా పాత్ర ప్రభుత్వాన్ని అంతం చేయడం కాదు ప్రజలను అధికారం చేయడం

### అర్హులు అయినా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లభించేలా చూస్తాం

మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి జూన్ 9

సామాన్య ప్రజలతో పాటుగా ప్రింట్ /ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు కూడా అధికారులచే ఎంక్వెరి చేపించి అర్హులు అయినా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.

యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కుంజా సూర్య

ఈరోజు మంగపేట మండలం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్ మీట్ కు తెలంగాణ రాష్ట్ర, మంత్రి సీతక్క కుమారుడు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ యువనాయకుడు కుంజా సూర్య ,విచ్చేసి మాట్లాడుతూ.



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకం ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన సామాజిక బాధ్యత మీడియా పై వుంది అదేవిధంగా సమాచారాన్ని సరిగ్గా ధ్రువీకరించి నిజాయితీగా వార్తలను అభిప్రాయాలను ఇచ్చిన సత్యాన్ని ప్రజలకు తెలియజేయాలి, వార్తలను ఏ పక్షపాతం లేకుండా న్యాయంగా ప్రస్తుత పరిస్థితులకు వ్యక్తిగత ప్రభావాలకు లోను కాకుండా సామాజిక బాధ్యత ( అసత్య ప్రచారం చేయక ) సామాజిక సామరస్యాన్ని పొందించే విధంగా పనిచేస్తూ ఒక విలేఖరి బాధ్యతలు సమాజంలో న్యాయం సత్యం మరియు ప్రజాస్వామ్యాన్ని సుస్థిరంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తూ నైతికత ప్రామాణికత మరియు సామాజిక జవాబితారీతనం విలేకరి యొక్క ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని తెలియజేస్తూ , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లో ప్రవేశపెట్టిన, పెట్టబోయే సంక్షేమ పథకం లో ప్రజలతో పాటుగా మీడియా సోదరులలో అర్హులు అయినా వారికీ ఈ పథకాలు లభించే విధంగా మంత్రి సీతక్క చొరవ చూపిస్తారు అని తెలుపుతూ మీడియా కి ప్రభుత్వనికి మధ్య సంబంధం సమతుల్యంగా స్వాతంత్రంగా ప్రజాస్వామిక ప్రయోజనాలకు అనుగుణంగా ఉండాలి సమాజంలో పారదర్శకత జవాబిదారితనం ప్రజా సంక్షేమాన్ని ప్రోత్సహించేలా ఉండాలి, ప్రజాస్వామ్యంలో నాలుగవ స్తంభంగా పనిచేయాలి ప్రభుత్వం మరియు ప్రజల మధ్య సమాచారం సంభాషణలను సులభతరం చేయడమే ద్యేయం గా పనిచేయాలని అదేవిధంగా ప్రజల దగ్గర ఎవరైనా నాయకులు ఇల్లు ఇపిస్తాం, పింఛన్ ఇపిస్తాం, సంక్షేమ పథకాలు ఇపిస్తాం అని ఎవరైనా నాయకులు చేస్తున్నారు అని ఉంటే కచ్చితంగా వారు ఏ స్థాయి నాయకులు అయినా వారిపై చర్యలు తీసుకుంటాం అని ఆయన అన్నారు ఈ కార్యక్రమం లో

మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు వల్లిపల్లి శివప్రసాద్, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యణయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగల బుచ్చిరెడ్డి,జిల్లా హ్యూమన్ రైట్స్ – ఆర్.టి.ఐ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి,యస్సి సెల్ మండల అధ్యక్షులు పళ్ళికొండ యాదగిరి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు చాధ మల్లయ్య, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు టీవీ హీదాయ తుళ్ళ, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చౌలం వెంకటేశ్వర్లు,మండల ప్రచార కార్యదర్శి ఎర్రంగారి సురేష్, కార్యదర్శి ఆకుతోట వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల వాహనాన్ని పేల్చేసిన మావోయిస్టులు? పోలీస్ అధికారి మృతి

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూన్ 9**



మావోయిస్టులు ప్రతీకార దాడులకు దిగారు. ఇటీవల భద్రతాబలగాలు జరిపిన వరుస ఎన్‌కౌంటర్లలో పలువురు మావోయిస్టు అగ్రనేతలతోపాటు భారీ సంఖ్యలో మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మావోయిస్టులు ప్రతీకార దాడులకు పాల్పడు తున్నట్లు తెలుస్తుందిఛత్తీస్‌గఢ్ రాష్ట్రం సుక్మా జిల్లాలో మావోయిస్టులు పోలీసుల వాహనాన్ని పేల్చేశారు.ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతం కొంటా సమీపంలోని చిక్వార్‌గూడ గనిలో మావోయిస్టులు పొక్లెయిన్‌ను కాల్చివేశారు. సోమవారం ఉదయం ఘట న స్థలాన్ని పరిశీలించడానికి కొంటా ఏఎస్పీ ఆకాశ్ రావు, పోలీస్ అధికారులు వెళ్లారు. కొంటా సమీపంలోని డోండ్రాలో ఐఈడీ బాంబుతో మావోయిస్టులు పోలీస్ వాహనాన్ని పేల్చేశారు. దీంతో ఏఎస్పీతో సహా పలువురు పోలీసులకు తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్పీ అకాశ్ రావును ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. ఈ ఘటనలో డీఎస్పీ, సీఐ సహా పలువురు పోలీసుల కు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న బలగాలు సంఘటన స్థలికి చేరుకున్నాయి. మావోయి స్టుల కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

## సన్నబియ్యం పంపిణీపై కీలక ప్రకటన

### ములుగు జిల్లా ప్రజలకు రేషన్ డీలర్ల సంఘం విజ్ఞప్తి

ములుగు జిల్లా ప్రతినిధి నివాస్ న్యూస్ జూన్ 9:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం క్రింద జూన్, జూలై, ఆగస్టు మూడు నెలల బియ్యాన్ని జూన్ నెలలోనే పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంను అనుసరించి, ములుగు జిల్లాలోని పౌరసరఫరాల శాఖ, రేషన్ డీలర్లు పగడ్బందీగా ఏర్పాట్లు చేసారు. ఈ ప్రక్రియలో భాగంగా, ములుగు జిల్లాలోని అన్ని రేషన్ షాపుల్లో సరుకుల పంపిణీ ప్రారంభమై ఉంది. అందువల్ల, అర్హత కలిగిన రేషన్ కార్డుదారులు జూన్ 30వ తేదీ లోగా తమకు సంబంధించిన రేషన్ షాపుల్లోకి వెళ్లి బియ్యం పొందవలసిందిగా కోరుతున్నాము. ఈ అవకాశాన్ని వినియోగించుకొని మూడునెలల బియ్యం ఒకేసారి తీసుకునే విధంగా ముందస్తుగా ఏర్పాట్లు చేసుకోవాలనీ, నాణ్యత పరంగా ఎటువంటి సందేహాలుంటే సంబంధిత అధికారులను లేదా రేషన్ డీలర్లను సంప్రదించవచ్చునని తెలియజేస్తున్నాం. జన్ను రవి మాదిగ ములుగు జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు,

## అంతా మా ఇష్టం..పద్మగూడెం ఇసుక ర్యాంప్ లో దేవేంద్రుడి లీలలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నివాస్ న్యూస్ జూన్ 9**

మణుగూరు మండల కేంద్రంలో పద్మ గూడెం గ్రామం అయినా ఇసుక ర్యాంప్ లో లోడింగ్ లేక అవస్థలు పడుతున్న లారీ డ్రైవర్లు వసూళ్ల దందా నడుస్తుందని తెలిసి మీడియా ర్యాంపు కు వెళితే మీడియాను చూసి లోడింగ్ ప్రారంభించనీ గుత్తేదారు

# ఆదివాసుల ఉన్నతి కోసం మంత్రి సీతక్క పనిచేస్తుందా..?

ఆదివాసీ బ్రతుకుల్లో వెన్నెల వెలుగు నింపేది ఎవరు..?

చుంచు కుమార్ ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు

రోడ్లు లేవు రక్షణ లేదు కానీ ఓట్లు మాత్రం కావాలంటారా?

నివాస్ న్యూస్ – పినపాక ప్రత్యేక ప్రతినిధి ఎ జూన్ 9

"ఆమె కేవలం ఓ గర్భిణి కాదు ! ఆమె ఒక ఆదివాసీ సమాజం భవిష్యత్తు..! వారి జీవితంలో ఎదుగుదలను ఆపివేయడమే అందాకారానికి చిహ్నం..!"

ఈ హైటెక్ యుగంలో ఎ ఇప్పటికీ మన దేశంలోని కొన్నిచోట్ల ఆదిమానవుల స్థితి కొనసాగుతుందంటే అది దేశానికి కన్నీటి కళంకం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఉమేష్ చంద్రనగర్ గ్రామానికి చెందిన గర్భిణి మొడియం జానకి, పురిటి నొప్పులతో బాధపడుతుంటే, రోడ్డు లేకపోవడంతో, గ్రామస్థులు ఆమెను చెట్ల కర్రలతో తయారుచేసిన మంచంపై మోసుకుంటూ అడవుల నడుమ నుంచి హాస్పిటల్‌కు తీసుకెళ్లిన దృశ్యాలు ఎ మన హృదయాన్ని నలిపేస్తున్నాయి.

2025లోనూ 1940ల జీవితం?

రహదారి లేదు

అంబులెన్స్ రాలేదు

ప్రభుత్వ స్పందన కనపడలేదు

కానీ నొప్పులు మాత్రం ఆగలేదు

"ఓటు అడిగే నాయకులు బాధలో ఎందుకు కనబడరు?"

"ఓటు కోసం ఇంటి తలుపు తట్టే వారు,వారి కన్నీళ్లు తుడవడానికి ఎందుకు రావడం లేదు?"– చుంచు కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజాధర్మ పార్టీ

ఈ దారుణ ఘటనపై తీవ్రంగా స్పందించిన చుంచు కుమార్, ఇది కేవలం ఒక మహిళ సమస్య కాదని, ఇది సర్వాధికారం చేతిలో ఉన్న వ్యవస్థ విఫలం అవుతోందని అన్నారు.

మంత్రి సీతక్కపై ప్రజల ప్రశ్నలు

"మీరు మీను ఆదివాసి బిడ్డ అంటారు

మరి ఈ బిడ్డల బాధలపై ఎందుకు మౌనంగా ఉన్నారు?"

"ఓటు సమయంలోనే మాత్రమే కనిపించే నాయకులు,

జీవితాలలో మార్పు కోసం ఎందుకు ముందుకు రావడం లేదు?"

సీతక్క ఆదివాసుల బిడ్డ అనే గర్వాన్ని పలుమార్లు ప్రస్తావించారు.

మరి తన స్వగ్రామంలో జరిగిన ఈ విషాద దృశ్యంపై ఇప్పటి వరకూ స్పందించకపోవడం బాధాకరం.

ప్రతి ఆదివాసి కుటుంబానికి ఆత్మగౌరవం, అభివృద్ధి, వైద్య హక్కులు కల్పించాలంటే

ముందుగా ఆశయ సాధనకు మార్గం వేసే రహదారులు కావాలి.

ప్రజాధర్మ పార్టీ డిమాండ్లు

1. ఉమేష్ చంద్రనగర్‌కు తక్షణ రహదారి ఏర్పాటు చేయాలి
2. గిరిజన ప్రాంతాల్లో మాతృత్వ ఆరోగ్య కేంద్రాలు – ప్రాథమిక వైద్య సదుపాయాలు ఏర్పాటు చేయాలి
3. ప్రతి గిరిజన బిడ్డకు గౌరవభరిత జీవితం, హక్కులు కల్పించాలి
4. ఆదివాసులు ఓటర్లుగా కాకుండా పౌరులుగా గుర్తించబడాలి

"పోస్టర్ల పాలన కాదు – ప్రజల పాలన కావాలి!"

ప్రజాపాలన అనేది ఓటుతో ముగిసే వ్యవస్థ కాదు.

జీవితాలు క్షీణిస్తున్నప్పుడు మొదలయ్యే బాధ్యత.

ఆదివాసి ప్రజలు కన్నీళ్లతో ఓటు వేయకూడదు.





వారి హక్కుల కోసం పోరాడే ప్రజాస్వామ్యం రావాలి.

నాయకులు మౌనంగా ఉంటే – ప్రజలే ప్రశ్నలు అడగాలి.

# అధికారుల తీరుపై మండి పడ్డ ఎమ్మెల్యే డా" మురళి నాయక్

## గత ప్రభుత్వంలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ భూములకు ఇండ్ల నిర్మాణానికి అనుమతులు

**పేదవాడికి అన్యాయం జరిగితే సహించేది లేదు**

**ప్రభుత్వం చెడ్డ పేరు తీసుకువస్తే చర్యలు తప్పవు**

**మహబూబాబాద్ నియోజకవర్గం**



**మహబూబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూన్ 9**

నేడు మహబూబాద్ జిల్లా పట్టణకేంద్రం లో మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అధికారుల రివ్యూ లో ఎమ్మెల్యే మురలీనాయక్ అధికారుల తీరుపై మండిపడ్డారుగత 10 ఏండ్ల బిఆర్ఎస్ పాలనలో మహబూబాబాద్ మునిపాలిటీ పరిధిలో గ్రీన్ లాండ్ మరియు ప్రభుత్వ స్థలాలకు ఇండ్లు నిర్మించడానికి అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారు అని అధికారులపై మండిపడ్డారు. అసలు ప్రజల అవసరాలకోసం వినియోగించుకోవాల్సిన గ్రీన్ ల్యాండ్లను ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకొని ఇతరుల ఇంటి నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం సబబుకదని వాటి పై తక్షణమే వివరణ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు అభివృద్ధి పథం లో మహబూబాబాద్ నియోజక వర్గం పరుగులు పెడుతున్న దీనికి.కొంత మంది అధికారులు తీరు తల నొప్పిగా మారిందన్నారు. కానీ నియోజక అభివృద్ధికి కొంత మంది అధికారుల పని తీరు తల నొప్పిగా మారిందన్నారు ప్రజా పాలనలో రేవంత్ సర్కార్ లో నిరుపేదలకు ఇండ్లు,పేదల కడుపునిండా సన్న బియ్యం,ఉచిత విద్యుత్,ఉచిత బస్ వంటి పథకాలు,వీటితో పాటు పేదలకు మెరుగైన వైద్యం అందించాలని ఆరోగ్య శ్రీ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజల ముందు ఉంచమని ఈ సందర్భంగా తెలియజేశారు. రానున్న వర్ష కాలం దృష్ట సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా ఉండేందుకు దోమల మందును పిచికారి చేయాలని,అలాగే మున్సిపాలిటీ పరిధిలో విధి లైట్ల సమస్య ను తక్షణమే పరిష్కరించాలని , డ్రైనేజ్ వ్యవస్థను క్లియర్ గా ఉంచుకోవాలని గ్రామాలలో డెంగ్యూ,మలేరియా,టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించకుండా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా రైల్వే ట్రాక్ తో ప్రజలు ఒక వైపు నుండి మరొక వైపుకు వెళ్లలన్న అనేక ఇబ్బందులు గురి అవుతున్నారు కావున వారి కోసం రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి ను తక్షణమే నిర్మించాలని అధికారులను ఆదేశించ..ల ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎవరైనా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా తెలియజేశారు...

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జి.అశ్విని

నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ :గత మూడు సంవత్సరాల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఔషధ తనిఖీ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన సి.హెచ్. సంపత్ కుమార్ మిర్యాల గూడెం ఔషధ తనిఖీ అధికారిగా బదిలీ అయిన సందర్భంగా పాల్వంచ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ వారు వీడ్కోలు పలకడం జరిగింది. అదే విధంగా సోమవారం నుండి బాధ్యతలు చేపట్టనున్న నూతన ఔషధ తనిఖీ అధికారి జి.అశ్విని ని ఆహ్వానం పలకడం జరిగింది.





# సీతకి వయసు తో వచ్చిన కష్టాలు పాపం..!




సీతారామం సినిమా తో తెలుగు లో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్. హిందీలో ఈమె సినిమాల్లో ఎంట్రీ ఇచ్చి చాలా కాలం అయ్యింది.. అంతకు ముందే సీరియల్స్ లో కూడా ఈ అమ్మడు చాలానే పాపులారిటీని సొంతం చేసుకుంది. కానీ ప్రస్తుతం దక్కిన స్టార్ డమ్.. సూపర్ హిట్ మాత్రం ఆమెకు ఇన్నాళ్ల సినీ కెరీర్ లో దక్కలేదనే చెప్పాలి. దుల్కర్ సల్మాన్ హీరోగా హను రాఘవపూడి దర్శకత్వంలో రూపొందిన సీతారామం సినిమాలో సీత పాత్రకు అచ్చు గుద్దినట్లుగా అద్భుతంగా సెట్ అవ్వడంతో ప్రతి ఒక్కరు కూడా ఫిదా అయ్యారు.. ఇంకా కూడా అవుతూనే ఉన్నారు. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుసగా సినీ ఆఫర్లు దక్కించుకుంటున్న ముద్దుగుమ్మ మృణాల్ ఠాకూర్ తాజాగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించిన విషయాలు ఆసక్తికరంగా మారాయి. ఒక పాత్ర కోసం వేశ్య గృహంలో ఉండాల్సి వచ్చిందని చెప్పిన మృణాల్ ఠాకూర్ కెరీర్ ఆరంభంలో తాను ఎదుర్కొన్న సవాళ్లు గురించి పలు ఆసక్తికర విషయాలను చెప్పింది. ఇదే సమయంలో ఆమె తన వయసు గురించి కాస్త అసహనంతో మాట్లాడింది. నా వయసు ప్రస్తావన వచ్చిన ప్రతి సారి కూడా చాలా మంది పెళ్లి గురించి అడుగుతూ ఉంటారని.. ప్రేమ లో పడలేదా అంటూ ఆశ్చర్యంగా ఫేస్ పెడతారు అంటూ మృణాల్ పేర్కొంది. నా వయసు 30 ఏళ్లు అంటూ చెప్పగానే మీరు పెళ్లి చేసుకోవాల్సిన సమయం వచ్చినట్లుంది.. పెళ్లి పై మీ యొక్క అభిప్రాయం అంటూ చాలా మంది ప్రశ్నలతో ముంచెత్తుతున్నారు. ఎన్నో సార్లు సమాధానం చెప్పినా కూడా ప్రేమ గురించి నన్ను ఎప్పుడూ ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. ప్రేమ గురించి నాకంటూ ఒక అవగాహణ ఉందని మృణాల్ పేర్కొంది.

# వెబ్ సిరీస్ లో ఊర్మిళ దుమారం తప్పదా?

బాలీవుడ్ బ్యూటీ ఊర్మిళ మండోత్కర్ నాలుగేళ్లగా సినిమాలకు దూరంగా ఉంటోన్న సంగతి తెలిసిందే. అవకాశాలు రాక...సరైసనన పాత్రలు దొరకక గ్యాప్ ఇచ్చిందా? అన్నది క్లారిటీ లేదు గానీ..ఊర్మిళ తెరపై ఎప్పుడు కనిపించినా ఓ సంచలనమే అన్నది వాస్తవం. యాభైకి చేరువలోనూ ఊర్మిళ ధగధగల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. వెండి తెరపై మెరిసిన అమ్మడు బుల్లి తెరపైనా తనదైన మార్క్ వేసింది. పలు రియాల్టీ షోలను హోస్ట్ చేసి ఐడెంటీ వేసింది. ప్రస్తుతం డిడ్ సూపర్ మామ్స్ సీజన్ –3రని హోస్ట చేస్తోంది. తాజాగా ఊర్మిళ వెబ్ సిరీస్ లకు సై అనేసింది. 'తివారీ' అనే వెబ్ సిరీస్ కి కమిట్ అయినట్లు తెలుస్తోంది. ఇందులో ఆమె ద్విపాత్రాభినయం చేస్తుంది. తల్లి –కుమార్తె నేపథ్యంలో సాగే స్టోరీ కావడంతో ఆ రెండు పాత్రలు కూడా ఆమె పోషిస్తుందిట. పాత్రలకు సంబంధించి ప్రత్యేకంగా శిక్షణ కూడా తీసుకుంటుందిట. గత ఆరు నెలలుగా అదే పనిలో బిజీగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఈ పాత్రల గురించి స్పందించింది. ' నాలోని నటికి తివారీ సవాల్ విసురుతుంది. ఇందులో అనుబంధాలే కాదు.. ఊహించని మలుపు యాక్షన్ సన్నివేశాలు..రొమాంటిక్ సీన్లు ఉంటాయని' రివీల్ చేసింది. మొత్తానికి ఊర్మిళ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ గట్టిగానే ఊపేటట్లు కనిపిస్తుంది. స్టార్ హీరోయిన్ గా కొనసాగినంత కాలం బాలీవుడ్ ని ఓ ఊపు ఊపేసింది. ఆ తర్వాత ఒక్కసారిగా చల్లబడింది. కొంత కాలంగా సరైన అవకాశాలు రావడం



లేదు. ఈ క్రమంలో కొంత గ్యాప్ వచ్చింది. మళ్లీ ఇప్పుడు ఓటీటీని షేక్ చేయడానికి రెడీ అవుతోంది. ప్రస్తుతం వెబ్ సిరీస్ ల్లోకి స్టార్ హీరోయిన్లు సైతం ఎంట్రీ ఇస్తున్నారు. ఈక్రమంలో అక్కడా పోటీ వాతావరణం కనిపిస్తుంది. ఒకరికొకరు పోటీ పడుతూ సత్తా చాటుతున్నారు. వెండి తెరను మించి ఓటీటీ బోల్డ్ కంటెంట్ లో విచ్చలవిడిగా నటించడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టడం లేదు. ఛాన్స్ ఇవ్వాలే గానీ.. దర్శకుడి సృతజాన్మతకని మించి పెర్ఫార్మెన్స్ ఇస్తున్నారు. మరి ఆ రకంగా ఊర్మిళ కూడా రేసులో నిలుస్తుందా? అన్నది చూడాలి. ఊర్మిళ తెలుగులోనూ అంతే ఫేమస్. ఆమె 'అంతం'..'గాయం'..'అనగనగా ఒక రోజు' లాంటి తెలుగు చిత్రాల్లో నటించిన సంగతి తెలిసిందే.

# మంచి ఆఫర్లు రాబడుతున్న 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్'

'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా అక్టోబర్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదల తేదీ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రచార కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నారు. ఇప్పటివరకు ఈ చిత్రం నుంచి వచ్చిన ప్రమోషనల్ కంటెంట్ సోషల్ మీడియా సర్కిల్స్ లో మంచి సంచలనం సృష్టించింది. చిత్రాన్ని ఎక్కువ మంది ప్రేక్షకులను చేరుకోవడానికి మేకర్స్ తమ ప్రయత్నాలను రెట్టింపు చేస్తున్నారు. ఇంతకుముందు విడుదల చేసిన క్రేజీ ట్రైలర్ మరియు ప్రమోషనల్ సాంగ్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేశాయి. ఇది బయ్యర్ల నుండి మంచి ఆఫర్లు రావడానికి దోహదపడినట్లు సమాచారం. 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' చుట్టూ నెలకొన్న హైప్ దృష్ట్యా ఈ సినిమా ఆంధ్ర నైజాం మరియు సీడెడ్ ఏరియాలకు బయ్యర్లు సుమారు 3 కోట్ల కోట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. యునిక్ కాన్సెప్ట్.. ప్రత్యేకమైన కథనం ప్రేక్షకులకు విభిన్నమైన



అనుభూతిని ఇస్తుందని సినీ వర్గాలు తెలిపాయి. ముఖ్యంగా సినిమా ప్రీ క్లైమాక్స్ పార్ట్ ఎప్పుడూ చూడని ఎమోషన్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉందని అంటున్నారు. అలాగే సంగీతం సినిమాటోగ్రఫీ మరియు క్రిస్ప్ ఎడిటింగ్ ప్రేక్షకులను కట్టిపడేస్తాయని పేర్కొంటున్నారు. దీన్ని బట్టి చూస్తే 'బాయ్ ఫ్రెండ్ ఫర్ హైర్' సినిమా మంచి బిజినెస్ డీల్ తో ముగించే అవకాశం ఉందని అనుకోవచ్చు. సంతోష్ కంభంపాటి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ లో విశ్వంత్ – మాళవిక సతీషన్ హీరోహీరోయిన్లుగా నటించారు. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ మరియు స్వస్తిక సినిమా బ్యానర్స్ పై నిరంజన్ రెడ్డి – వేణు మాధవ్ పెద్ది సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు.

## నివాస్ సినిమా న్యూస్



ఈశాన్యామహేశ్వరి హాట్ ఇన్ రెడ్